


# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 267 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 3 ఫిబ్రవరి 2026 | వెల : 4/-




## తమ మాటల్ని వినలేదు.. తమను అవమానించారు

- ఢిల్లీలో మమత.. ఈసీపై తీవ్ర ఆరోపణలు
- 'సర్' పొంతన లేనిది. తప్పుల తడకగా ఉంది, అసంబద్ధమైనది
- ఈ ఎన్‌ఆర్‌సీ కారణంగా బీఎల్‌ఓలతో సహా 150 మందికి పైగా మరణించారు.
- పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ



## ఉపాధి హామీ చట్టంలో ఉపాధికి గ్యారంటీ

- కొత్త చట్టంలో అధికార కేంద్రీకరణకు గ్యారంటీ
- సరిగ్గా 20 ఏళ్ల క్రితం ఉపాధి హామీ పథకం అమల్లోకి
- ఆ పథకం వల్లే గ్రామీణుల వలసలు తగ్గుముఖం
- ఇప్పటివరకు 180 కోట్ల పనిదినాల కల్పన
- కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్

## హుందాగా తప్పుకుంటే కొంతైనా
# మీ గౌరవం నిలబడేది



- జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి రావినారాయణరెడ్డి నేషనల్ అవార్డు ప్రదానం చేసిన రేవంత్ రెడ్డి
- రావి నారాయణరెడ్డికి సముచిత గౌరవం ఇవ్వడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని సీఎం వెల్లడి
- కేసీఆర్‌పై విమర్శల వర్షం
- తెలంగాణలో పదవులన్నీ కేసీఆర్ కుటుంబం అనుభవించింది
- స్వేచ్ఛను హరించి, హక్కులకు భంగం కలిగిస్తే తిరుగుబాటు వస్తుంది
- ప్రజల్లో చైతన్యం నింపిన వారే గొప్ప నాయకులు అవుతారు

హైదరాబాద్

రావి నారాయణరెడ్డి స్ఫూర్తితో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నాడు ప్రజల కష్టాలు, రాచరిక పోకడలు, అరాచక చర్యలపై రావి నారాయణరెడ్డి పోరాడారని, నిజాం పాలకులకు వ్యతిరేకంగా రావి నారాయణరెడ్డి పోరాడారని, 500 ఎకరాల భూమిని పేదలకు పంచి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. హైదరాబాద్‌లో రావి నారాయణ రెడ్డి పురస్కారాన్ని జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి సీఎం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వేచ్ఛను హరించి, హక్కులకు భంగం కలిగిస్తే తిరుగుబాటు వస్తుందన్నారు. ప్రజల్లో చైతన్యం - మిగతా3లో



## కేసీఆర్‌ను సిట్ విచారణ కోసం
# పిలిస్తే తప్పేంటి?

- నా ఫోన్, నా భర్త ఫోన్లు ట్యాప్ చేశారని అనుమానాలున్నాయి
- సిట్ అధికారులు పిలిస్తే వెళ్లి విచారణకు సహకరిస్తా
- సిట్ విచారణను తప్పుపడుతూ కేటీఆర్ మాట్లాడటం సరైంది కాదన్న కవిత

హైదరాబాద్

ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి రెండేళ్లవుతున్నా సిట్ విచారణ ముగింపునకు రావడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విచారణ త్వరగా పూర్తిచేసి దోషులకు శిక్ష పడేలా చూడాలని ఆమె కోరారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కవిత పాల్గొని - మిగతా3లో

## తెలుగు రాష్ట్రాలకు 'గేమ్ ఛేంజర్'గా హైస్పీడ్ రైళ్లు

- హైదరాబాద్ నుంచి 2గంటల్లోనే
- అసోం, ఈశాన్య రాష్ట్రాల్లో రూ. 72,468 కోట్లతో రైల్వే ప్రాజెక్టులు
- కొత్త రైల్వే ప్రాజెక్టులు, వంతెనల గురించి సర్వే జరుగుతోంది
- భూటాన్‌కు అనుసంధాన ప్రాజెక్టులు చేపడుతున్నాం
- కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్



# రచ్చ పోరు

## పురపోరులో లెక్కకు మించి నామినేషన్లు

- ఉపసంహరణకు నేడే డెడ్‌లైన్
- మున్సిపల్ ఎన్నికల్లో ఉపసంహరణల గోల
- రెబల్ అభ్యర్థులను బుజ్జగిస్తున్న కాంగ్రెస్
- ఇదే అదునుగా ప్రత్యర్థి పార్టీల ఎత్తులు
- అధికార పార్టీకి సవాల్‌గా మారిన ఉపసంహరణలు



హైదరాబాద్

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల పర్వం ఉత్కంఠభరితంగా మారింది. ముందు ఇంటి పోరు గెలిచి, తర్వాత రచ్చ పోరు గెలవాల్సిన పరిస్థితి వచ్చింది. సొంత పార్టీ వారే లెక్కకు మించి నామినేషన్లు వేయడంతో, ప్రధాన పార్టీలకు వారిని బుజ్జగించడం సవాలుగా మారింది. దీన్ని పరిష్కరించేందుకు ఎక్కడికక్కడ సమన్వయ కమిటీలు ఏర్పాటు చేశారు. మరో రెండు రోజుల్లో దారిలోకి : నామినేషన్ల ఉపసంహరణకు రెండు రోజుల సమయం మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో పోటీకి దిగిన వారిని తమ దారిలోకి తెచ్చుకోవల్సిన అవసరం ఉంది. మరోవైపు టికెట్ దక్కక దిగులు - మిగతా3లో



## తమ టీవీకే పార్టీయే టాప్ ఇంజిన్

- ఒకటి డబ్బా ఇంజిన్.. ఇంకోటి రిపేర్ ఇంజిన్..
- బీజేపీ, డీఎంకేలపై విజయ్ ఫైర్
- "అప్పట్లో ప్రజల కన్నీళ్లు తుడిచేందుకే నటుడు ఎంజీఆర్.. ఏఐఏడీఎంకేను స్థాపించారు. ఇప్పుడు మళ్లీ ప్రజలు కన్నీళ్లలో ఉన్నారు
- మేం కూడా ప్రజల కన్నీళ్లు తుడుస్తాం
- అన్నీ పొత్తులో ఉండే పార్టీలే

## సంక్షేమం + అభివృద్ధి =
# నేటి బడ్జెట్

- ఇది దేశాన్ని అద్భుతంగా ముందుకు నడిపించే బడ్జెట్'
- ఆర్థిక క్రమశిక్షణతో దేశాన్ని ఈ బడ్జెట్ ముందుకు నడిపిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు 'ఉపాధి అవకాశాలను, మౌలిక వసతులకు పెద్దపీట వేసిన బడ్జెట్
- రక్షణ, రైల్వే, ఫార్మా, అగ్రికల్చర్, మహిళా సంక్షేమానికి పెద్దపీట





## జాతీయ భద్రతకు సంబంధించిన విషయం మాట్లాడుతుంటే అడ్డుకున్నారు

- అవి మాట్లాడితే అంతా తెలిసిపోయేదని తనను ఎందుకు మాట్లాడనివ్వట్లేదని కేంద్రాన్ని ప్రశ్నించిన రాహుల్
- భారత సరిహద్దుల్లోకి చైనా సైన్యం చొరబడిందనే మాట నేను చెప్పింది కాదు
- స్వయంగా ఆర్మీ మాజీ చీఫ్ నరవణే తన పుస్తకంలో రాశారని వెల్లడి
- ఈ పుస్తకం బయటకు వస్తే ప్రజలకు విషయం తెలుస్తుందని కేంద్రానికి భయం పట్టుకుందని వ్యాఖ్య
- దేశ భద్రతకు సంబంధించిన అంశాన్ని లోక్ సభలో లేవనెత్తేందుకు అనుమతించడం లేదని ఆరోపణ

## తెలంగాణకు అప్పుడే తాడిచెర్ల-1 గనులు కేటాయించాం



- రాజ్యసభలో కిషన్ రెడ్డి
- 2015 ఆగస్ట్ 31న తెలంగాణ విద్యుత్ సంస్థకు కేటాయించినట్లు వెల్లడి
- రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తాడిచెర్ల కోల్ బ్లాక్ గురించి స్పందించిన కేంద్రమంత్రి
- బొగ్గు గనులను ప్రభుత్వరంగ సంస్థలకు కేటాయించడం లేదన్న తమిళనాడు ఎంపీ

# తెలుగు రాష్ట్రాలకు 'గేమ్ ఛేంజర్'గా హైస్పీడ్ రైళ్లు

దేశంలో ఇకపై హైస్పీడ్ రైళ్లు గంటకు 350 కి.మీ వేగంతో పరుగులు పెడతాయని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. "హైదరాబాద్ నుంచి చెన్నై, పుణె, బెంగళూరుకు 3హైస్పీడ్ రైళ్లు వేస్తాం. దీనితో హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 2 గంటల్లో, పుణెకు 1.55 గంటల్లో, చెన్నైకు 2.55 గంటల్లో చేరుకోవచ్చు. హైస్పీడ్ కారిడార్‌తో ఏపీ-తెలంగాణ-తమిళనాడు మధ్య ఆర్థిక, వైద్య, ఆరోగ్య, పర్యాటక రంగాలు అభివృద్ధి చెందుతాయి. హైస్పీడ్ రైళ్లు తెలుగు రాష్ట్రాలకు గేమ్ ఛేంజర్‌గా మారతాయి" అని వైష్ణవ్ తెలిపారు. అలాగే అసోం, ఈశాన్య రాష్ట్రాల్లో రూ.72,468 కోట్లతో రైల్వే ప్రాజెక్టులు చేపడతామని వైష్ణవ్ తెలిపారు. ప్రస్తుతం కొత్త రైల్వే ప్రాజెక్టులు, వంతెనల గురించి సర్వే జరుగుతోందన్నారు. భూటాన్‌కు అనుసంధాన ప్రాజెక్టులు చేపడుతున్నామని పేర్కొన్నారు.

**అండర్‌గ్రౌండ్ రైల్వే ట్రాక్**

బంగాల్‌లోని సిలిగురి మీదుగా ఈశాన్య ప్రాంతాన్ని భారత్‌తో కలిపే ఈ ఇరుకైన భూభాగాన్ని 'చికెన్స్ నెక్' అని పిలుస్తారు. ఇది భారత్‌కు చాలా వ్యూహాత్మక ప్రాంతం. అందుకే భారత్‌తో ఈశాన్య రాష్ట్రాలను అనుసంధానం చేసేందుకు 40 కి.మీ మేర భూగర్భ రైల్వే ట్రాకుల నిర్మాణానికి కేంద్రం ప్రణాళిక వేసిందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఇందుకోసం బంగాల్‌లోని 40 కి.మీ వ్యూహాత్మక కారిడార్‌లో భూగర్భ రైల్వే ట్రాకులను నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని ఆయన అన్నారు. ఈ కారిడార్ ఈశాన్య భారత దేశాన్ని దేశంలోని మిగిలిన ప్రాంతాలతో అనుసంధానిస్తుందని చెప్పారు.



"ఈశాన్య రాష్ట్రాలను భారత్ ప్రధాన భూభాగంతో కలిపే 40 కి.మీ వ్యూహాత్మక కారిడార్ కోసం ప్రత్యేక ప్రణాళికలు ఉన్నాయి. అక్కడ భూగర్భ రైల్వే ట్రాక్‌లను నిర్మించడంతో పాటు, ప్రస్తుతం ఉన్న ట్రాక్‌లను నాలుగు లైన్ల మార్గాలుగా మార్చడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. "

ఈ ప్రాజెక్టు వివరాలను ఈశాన్య సరిహద్దు రైల్వే (ఎన్ఆర్ఎఫ్) జనరల్ మేనేజర్ చేతన్ కుమార్ శ్రీవాస్తవ చెప్పారు. ఈ భూగర్భమార్గం బంగాల్‌లోని తీన్ మైల్ హాట్, రంగపాణి రైల్వే స్టేషన్ల మధ్య ఉంటుందని ఆయన తెలిపారు. భద్రత దృష్ట్యా ఈ భూగర్భ మార్గం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు.

**హైస్పీడ్ రైలు కారిడార్స్ ఇవే**

హైదరాబాద్ సహా ఏడు నగరాల మధ్య హైస్పీడ్ రైలు కారిడార్లను ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ఆదివారం ప్రకటించారు. ప్రస్తుతం ముంబయి-అహ్మదాబాద్ మధ్య హైస్పీడ్ రైలు కారిడార్, అనేక రాష్ట్రాలు, జిల్లాలను కలిపే తూర్పు, పశ్చిమ రవాణా కారిడార్ల పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా బంగాల్‌లోని డాంకునీ, గుజరాత్‌లోని సూరత్ మధ్య కొత్త రవాణా కారిడార్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. అలాగే కొత్త ప్రత్యేక సరుకు రవాణా కారిడార్లు, రానున్న ఐదు సంవత్సరాల్లో 20 జాతీయ జలమార్గాల కార్యాచరణను ప్రతిపాదించారు.

ముంబయి-పుణె
పుణె-హైదరాబాద్
హైదరాబాద్-బెంగళూరు
హైదరాబాద్-చెన్నై
దిల్లీ-వారణాసి
వారణాశి -సిలిగుడి
చెన్నై- బెంగళూరు

'పర్యావరణపరంగా సుస్థిర ప్రయాణికుల వ్యవస్థను ప్రోత్సహించేందుకు ఏడు హైస్పీడ్ రైలుకారిడార్లను అభివృద్ధి చేయబోతున్నాం. అవి నగరాల మధ్య గ్రోత్ కనెక్టర్లుగా ఉంటాయి. వీటిద్వారా ప్రధాన ఆర్థిక, సాంస్కృతిక కేంద్రాల మధ్య అనుసంధానం పెరుగుతుంది. ఇవి ప్రయాణ సమాయాన్ని కుదిస్తాయని, రోడ్డు మార్గం, ఇప్పటికే ఉన్న రైలు నెట్‌వర్క్‌లో రద్దీని తగ్గిస్తాయి. ఇప్పుడు టైర్-2, టైర్-3 నగరాలపై దృష్టి సారిస్తాం. టెంపుల్ టౌన్లపై కూడా. వాటికి ఆధునిక మౌలిక సదుపాయాలు, కనీస సదుపాయాల కల్పన, వాటి సామర్థ్యాన్ని పెంపునకు వచ్చే ఐదేళ్లలో రూ.5వేల కోట్లు వ్యయం చేసేందుకు ప్రతిపాదిస్తున్నాం. ఛాలెంజింగ్ పద్ధతిలో ఆ ప్రణాళికల అమలు కోసం సంస్కరణ, ఫలితాల ప్రాతిపదికన ఆర్థిక మెకనిజం ఏర్పాటు చేస్తున్నాం' అని నిర్మలా సీతారామన్ తెలిపారు.

# తమ మాటల్ని వినలేదు.. తమను అవమానించారు

ఢిల్లీ: కేంద్ర ఎన్నికల సంఘంపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంచలన ఆరోపణలు చేశారు. సర్ విషయంలో సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను కలిసి మాట్లాడేందుకు ప్రయత్నించగా.. ఆయన తమ మాటల్ని వినలేదని, తమను అవమానించారని మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఈసీ తీరుపై మండిపడ్డారు.

పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల సంఘం 'సర్' పేరిట ఓటర్ల రివ్యూ చేపట్టి.. లక్షల సంఖ్యలో ఓటర్లను తొలగించింది. ఈ నేపథ్యంలో సర్ ద్వారా కలిగిన నష్టంపై వివరించేందుకు, ఫిర్యాదు చేసేందుకు బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సోమవారం కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిశారు. అనంతరం, మమతా బెనర్జీ.. సీఈసీ వ్యవహార శైలిపై విరుచుకుపడ్డారు. ఈసీతో సమావేశం నుంచి వాకౌట్ చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలో మమత ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. నేను ఎల్‌కే అద్వానీ గారిని గౌరవిస్తాను. ఆయన తన తల్లిదండ్రుల జనన ధృవీకరణ పత్రాలను అందించగలరా అని అడుగుతున్నాను. 'సర్' పొంతన లేనిది. తప్పుల తడకగా



ఉంది, అసంబద్ధమైనది. ఈ ఎన్ఆర్‌సీ కారణంగా బీఎల్ఓలతో సహా 150 మందికి పైగా మరణించారు. నేను నా వెంట 100 మందిని తీసుకువచ్చాను. వారిలో కొందరిని ఓటర్ల జాబితాలో చనిపోయినట్లు ప్రకటించారు. కానీ వారు సజీవంగా ఇక్కడే ఉన్నారు' అని చెప్పుకొచ్చారు. సర్ విషయంలో సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను కలిసి మాట్లాడేందుకు ప్రయత్నించం. ఆయన మా మాటల్ని వినలేదు.. మమ్మల్ని అవమానించారు. 'సర్' వల్ల పశ్చిమ బెంగాల్‌లో చాలా కుటుంబాలు ఇబ్బందిపడ్డాయి. కొందరు సరైన డాక్యుమెంట్లు ఇవ్వలేకపోవడంతో ఓటరు జాబితాలో పేర్లు కోల్పోయారు. ఇంకొందరి ఓట్లు రకరకాల కారణాల వల్ల తొలగించారు అని అన్నారు. అయితే, మమత చేసిన ఆరోపణలను ఈసీ వర్గాలు ఖండించాయి. టీఎంసీ ఎమ్మెల్యేలు తమతో అనుచితంగా ప్రవర్తించారని, సీఈసీ చెప్పేది వినిపించుకోలేదని అధికారులు తెలిపారు. మమత ప్రశ్నలకు సీఈసీ సరిగ్గానే స్పందించారని కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఈ అంశంపై బీజేపీ కూడా స్పందించింది. మమతా బెనర్జీది అంతా డ్రామా అంటూ కొట్టిపారేసింది. బీజేపీ నేత సువేందు అధికారి మాట్లాడుతూ మమతపై విమర్శలు గుప్పించారు. గంటసేపు ఈసీ ఆఫీసులో ఉండి, మాట్లాడి, సమావేశాన్ని బహిష్కరించానని చెప్పడం ఏంటని ఆయన విమర్శించారు. లోపల జరిగిందొకటి.. బయట మమత చెప్పిందొకటి అన్నారు. డ్రామా నడిపారని, పోలీసుల్ని ఇందులోకి లాగడం సరికాదని సూచించారు.

# ఉపాధి హామీ చట్టంలో ఉపాధికి గ్యారంటీ

మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంఎన్ఆర్ఈజీఏ) ఉపాధికి గ్యారంటీ ఇస్తే, దాని స్థానంలో మోదీ సర్కారు తెచ్చిన కొత్త చట్టం అధికార కేంద్రీకరణకే గ్యారంటీ ఇస్తోందని కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ విమర్శించారు. ఉపాధి హామీ చట్టం లక్ష్యాలకు తూట్లు పొడిచేలా 'వికసిత్ భారత్ - గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ చట్టం- 2025' ఉందని ఆయన ఆరోపించారు. నేటికి (ఫిబ్రవరి 2) సరిగ్గా 20 ఏళ్ల క్రితం ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపూర్ జిల్లా బద్నాపల్లి గ్రామంలో ప్రారంభమైన ఉపాధిహామీ పథకం విప్లవాత్మకమైందన్నారు. తొలి ఉపాధి హామీ కార్డును ఆ ఊరికి చెందిన దళిత మహిళ చీమల పెద్దక్క అందుకుందని జైరాం రమేశ్ తెలిపారు. ఈమేరకు సోమవారం ఎక్స్ వేదికగా ఒక ట్వీట్ చేశారు.

**పని దినాల కేటాయింపు కేంద్రం చేతిలోకి**

'ఇకపై దేశంలోని ఏయే జిల్లాలకు ఎన్నెన్ని ఉపాధి హామీ పని దినాలను కేటాయించాలి అనేది దిల్లీలోని మోదీ సర్కారే డిసైడ్ చేస్తుంది. ప్రజల డిమాండ్‌ను, అవసరాలను ఈ సర్కారు పట్టించుకోదు. కేవలం కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపుల కు అనుగుణంగా పనిదినాలను కల్పిస్తారు. వ్యవసాయ సీజన్‌లోని దాదాపు రెండు నెలల పాటు ఈ స్కీం అమల్లో ఉండదు. ఇది ఎంతోమంది గ్రామీణ నిరుపేదలకు బ్యాడ్ న్యూస్. దీనివల్ల ఆ రెండు నెలల వ్యవధిలో వారు వ్యవసాయ పనులు చేసినా, న్యాయమైన వేతనాలను అడిగి తీసుకునే



పరిస్థితి ఉండదు. ఇకపై ఉపాధి హామీ పథకంలో గ్రామ పంచాయతీల పాత్ర కూడా ఉండదు. నేరుగా మోదీ సర్కారే అన్నీ నిర్ణయిస్తుంది. రాష్ట్రాలు ఇక నుంచి ఈ పథకం ఖర్చుల్లోని 40 శాతం భాగాన్ని భరించాల్సి ఉంటుంది. చాలా రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి బాగా లేదు. కొన్ని రాష్ట్రాలు ఈ 40 శాతం నిధులను ఇవ్వడం ఆపేసే ముప్పు సైతం ఉంది' అని జైరాం రమేశ్ పేర్కొన్నారు.

**ఇప్పుడు పని కోసం డిమాండ్ చేయలేరు**

'రాజ్యాంగంలోని ఆర్టికల్ 41 స్ఫూర్తితో ఉపాధి హామీ పథకం చట్టాన్ని గతంలో కాంగ్రెస్ సర్కారు చేసింది. దీని ప్రకారం ప్రతి సంవత్సరం కనీస ఉపాధి పనిదినాలను పొందడం దేశ ప్రజల హక్కు. పనిని కల్పిస్తాం అనేది ప్రభుత్వ హామీ మాత్రమే కాదు. అది ప్రజా డిమాండ్ ఆధారిత చట్టపరమైన గ్యారంటీ. అంటే పని కోసం ప్రభుత్వాన్ని ప్రజలు డిమాండ్ చేయొచ్చు. కాంగ్రెస్ హయాంలో ఉపాధి హామీ పనులను గ్రామపంచాయతీల స్థాయిలో ఎంపిక చేసేవారు. ప్రజలు తమ డిమాండ్‌ను గ్రామ పంచాయతీలకు చెప్పుకునే అవకాశం ఉండేది. మోదీ సర్కారు తెచ్చిన కొత్త చట్టం వల్ల ఇకపై ఆ అవకాశం ఉండదు. ఎందుకంటే అంతా దిల్లీలోనే డిసైడ్ అవుతుంది. అప్పట్లో ఉపాధి హామీ పథకం వ్యయాల్లో రాష్ట్రాలు కేవలం 10 శాతం భాగాన్నే భరించేవి. దేశంలో జరిగిన ఉపాధి హామీ పనులపై గ్రామ పంచాయతీల స్థాయిలో సామాజిక తనిఖీలు జరిగేవి. వీటిపై అత్యున్నత స్థాయిలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (కాగ్) ద్వారా ఆడిట్‌లు నిర్వహించేవారు' అని జైరాం రమేశ్ తెలిపారు.

**180 కోట్ల పనిదినాలు- 10 కోట్ల ప్రజా ఆస్తులు**

'గత రెండు దశాబ్దాల వ్యవధిలో ఉపాధి హామీ పథకం ద్వారా 180 కోట్ల పనిదినాలను దేశ ప్రజలు పొందారు. ప్రత్యేకించి గ్రామీణ మహిళలు ఈ పథకం వల్ల ఉపాధి అవకాశాలను పొందారు. దీని ద్వారా చేపట్టిన పనుల ఫలితంగా దేశంలో దాదాపు 10 కోట్ల ప్రజా ఆస్తులు ఏర్పడ్డాయి. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజల వలసలు గణనీయంగా తగ్గాయి. పర్యవసానంగా గ్రామ పంచాయతీలు బలోపేతమై, గ్రామీణ పేదలు పనిచేసే ప్రదేశాల్లో అధిక వేతనాలను డిమాండ్ చేసే పరిస్థితి వచ్చింది' అని జైరాం రమేశ్ చెప్పారు

## తమ టీవీకే పార్టీయే టాప్ ఇంజిన్

తమిళనాడులో అధికార డీఎంకే తమ రాజకీయ ప్రత్యర్థి అని నటుడు, టీవీకే పార్టీ అధినేత విజయ్ అన్నారు. బీజేపీ డబ్బా ఇంజిన్ అయితే, డీఎంకే రిపేర్ ఇంజిన్ అన్నారు. తమ టీవీకే పార్టీయే టాప్ ఇంజిన్ అంటూ చెప్పుకొచ్చారు. పార్టీ మూడో వార్షికోత్సవం సందర్భంగా సోమవారం జరిగిన సమావేశంలో విజయ్ మాట్లాడారు. ఈ సందర్భంగా తమ పార్టీ తమిళుల కన్నీళ్లు తుడుస్తుందని విజయ్ వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో విజయ్ మాట్లాడారు. "అప్పట్లో ప్రజల కన్నీళ్లు తుడిచేందుకే నటుడు ఎంజీఆర్.. ఏఐఏడీఎంకేను స్థాపించారు. ఇప్పుడు మళ్లీ ప్రజలు కన్నీళ్లలో ఉన్నారు. మేం కూడా ప్రజల కన్నీళ్లు తుడుస్తాం. అన్నీ పొత్తులో ఉండే పార్టీలే. తమిళనాడులో డీఎంకేను అడ్డుకునే సత్తా ఒక్క టీవీకేకు మాత్రమే ఉంది. మూడు లేదా నాలుగు ఫ్రంట్లు ఏర్పడ్డా టీవీకే విజయం సాధిస్తుంది. ఎన్నికల్లో గెలిచిన తర్వాత కూడా ఎంజీఆర్‌ను అవమానించారు. అది కొందరు చేసే పని. మమల్ని విమర్శించినా వాళ్లను విమర్శించినట్లే. మేం డీఎంకే ప్రశ్నిస్తాం. వ్యతిరేకిస్తాం. టీవీకేకు ఒంటరిగానే గెలిచే సత్తా ఉంది" అని విజయ్ అన్నారు. తమిళనాడులో వచ్చే ఏప్రిల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ పోటీలో టీవీకే ఒంటరిగా వెళ్తుందా లేక పొత్తుతో వెళ్తుందా అనే విషయంలో ఇంకా స్పష్టత లేదు. ఏఐఏడీఎంకేతో పొత్తు కోసం చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అందుకే విజయ్.. ఆ పార్టీపై పెద్దగా విమర్శలు చేయడం లేదు. బీజేపీ, డీఎంకేపై మాత్రమే విమర్శలు చేస్తున్నారు.

## ఏకంగా గల్లీ అంతటా విద్యుత్ సరఫరా బంద్

**పదేళ్ల నుంచి చెల్లించని బిల్లులు- రూ.లక్ష వరకు బకాయిలు!**

**పవర్ లేక అవస్థలు పడుతున్న కాలనీవాసులు**

**బిల్లు చెల్లించని వారిలో పేదలే కాదు ధనవంతులు కూడా!**

కొన్నిసార్లు డబ్బులు లేక, మరిచిపోయి విద్యుత్ బిల్లు చెల్లింపులు చేయడం ఆలస్యం అవుతుంది. ఇచ్చిన గడువులోపు బిల్లులు చెల్లించకపోతే విసుగు చెందిన అధికారులు విద్యుత్ కనెక్షన్లు తొలగిస్తారు. ఇదీ ప్రతి చోట జరిగేదే. కానీ మధ్యప్రదేశ్‌లో మాత్రం ఒక ఇంటికి కాకుండా, కార్మికుల నివాస సముదాయం మొత్తానికి విద్యుత్ సరఫరాను నిలిపివేసింది. ఎందుకు విద్యుత్ శాఖ అలాంటి నిర్ణయం తీసుకుందో కథనంలో తెలుసుకుందాం. జబల్‌పుర్‌లో కథోడా గ్రామంలో ప్రభాత్ నగర్ అనే కాలనీ ఉంది. 2015లో జబల్‌పుర్‌లో ఇంటర్-స్టేట్ బస్ టెర్మినల్ (ఐఎస్‌బీఎస్) నిర్మాణ సమయంలో చాలామంది ప్రజలు స్థలాలు ఆక్రమించుకుని ఇళ్లను నిర్మించుకున్నారనే ఆరోపణలు వెలువెత్తడంతో వారిని ప్రభాత్ నగర్‌కు తరలించారు. ఇందులో ఎక్కువ మంది కార్మికులు నివసిస్తున్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అంటే ప్రధాన మంత్రి గృహ పథకం ద్వారా ఆ ఇళ్లు లభించాయి. ఇందులో 300కి పైగా ఇళ్లులు ఉన్నాయి. 2015లో విద్యుత్ శాఖ రెండు ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏర్పాటు చేసి, ప్రతి ఇంటికి విద్యుత్ సరఫరా చేసింది. కానీ ఈ నివాసితులు 2015 నుంచి వారి విద్యుత్ బిల్లులను చెల్లించడం లేదు. ప్రతి ఇల్లు రూ.50,000 నుంచి 1,00,000 మధ్య చెల్లించాల్సి ఉందని జబల్‌పుర్ విజయనగర్ డివిజన్‌లోని విద్యుత్ సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అమిత్ సక్సేనా తెలిపారు. మొదట నోటీసులు జారీ చేసి, తర్వాత కొంతమంది విద్యుత్ కనెక్షన్‌లను డిస్‌కనెక్ట్ చేసామని అన్నారు. అయితే, కొందరు తమ బిల్లులను చెల్లించడానికి ఇష్టపడలేదు, విద్యుత్తును నిలిపివేసిన తర్వాత, చట్టానికి విరుద్ధంగా విద్యుత్ సరఫరాను తిరిగి కనెక్ట్ చేశారు.

## మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవాణే తన పుస్తకంలోని వ్యాఖ్యలపై సభలో ఘాటు చర్చ

**న్యూఢిల్లీ :** మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవాణే తన పుస్తకంలో రాసుకున్న వ్యాఖ్యలను ఇవాళ రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో ప్రస్తావించారు. దీంతో లోక్‌సభలో రగడ నెలకొన్నది. ప్రచురణ కాని పుస్తకం నుంచి రాహుల్ వ్యాఖ్యలు చేస్తున్నారని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. రాహుల్ గాంధీ ప్రసంగాన్ని అడ్డుకున్నారు. కేంద్ర బడ్జెట్‌పై జరుగుతున్న చర్చలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మాట్లాడారు. అయితే చైనా అంశంపై మాజీ ఆర్మీ చీఫ్ నరవాణే తన పుస్తకంలో రాసుకున్న వ్యాఖ్యలను రాహుల్ గాంధీ తన ప్రసంగంలో ప్రస్తావించారు. ఓ మ్యాగజైన్‌లో ప్రచురించిన పేజీలను ఆయన సభలో చూపించారు. తన వాదనను నిజం చేసే రీతిలో ఆ ప్రస్తావన ఉన్నట్లు రాహుల్ పేర్కొన్నారు. ఆ వ్యాఖ్యలను అధికార పక్షం వ్యతిరేకించింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోంశాఖ మంత్రి అమిత్ షా జోక్యం చేసుకుని.. ఇంతకీ రాహుల్ చెప్పున్న ఆ బుక్ పబ్లిష్ అయ్యిందా లేదా అని ప్రశ్నించారు.హౌజ్ రూల్స్‌ను రాహుల్ గాంధీ ఉల్లంఘించినట్లు రాజ్‌నాథ్ సింగ్ ఆరోపించారు. ప్రచరణ జరగని పుస్తకాన్ని ఉద్దేశిస్తూ ఎలా వ్యాఖ్యానిస్తారని ఆయన ప్రశ్నించారు. ఆ పుస్తకంలో ఎంత వాస్తవం ఉందో ఎలా తెలుస్తుందని ఆయన అన్నారు. ఆ సమయంలో రాహుల్, రాజ్‌నాథ్ మధ్య వాగ్వాదం జరిగింది. చాలా విశ్వసనీయ సమాచారాన్ని తాను ప్రస్తావిస్తున్నట్లు రాహుల్ తెలిపారు. అయితే ఏ పుస్తకం నుంచి ఆ వ్యాఖ్యలను తీసుకున్నారో.. ఆ పుస్తకాన్ని సభలో ప్రవేశపెట్టాలని రాజ్‌నాథ్ డిమాండ చేశారు. ప్రతిపక్ష పక్ష నేత రాహుల్ ఆ బుక్‌ను సభలో ప్రవేశపెట్టాలని ఆయన అన్నారు.రాహుల్ గాంధీకి అండగా అఖిలేశ్ యాదవ్ మాట్లాడారు. చైనా అంశంపై చర్చించేందుకు రాహుల్‌కు అవకాశం ఇవ్వాలని అఖిలేశ్ కోరారు. చైనా అంశం చాలా సున్నితమైందని, సభలో ఆ అంశంపై సీరియస్‌గా చర్చ జరగాలన్నారు. జాతీయ భద్రత, విదేశీ విధానంపై ఆందోళన వ్యక్తం చేస్తున్న సమయంలో లోక్‌సభ ప్రతిపక్ష నేతను అడ్డుకోరాదన్నారు. సభా వ్యవహారాలు సాగుతున్న సమయంలో మ్యాగిజైన్ లేదా వార్తాపత్రికల ఆర్టికల్స్‌ను సభ్యులు ప్రస్తావించరాదు అని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. అయితే ఇండో-చైనా సంబంధాలపై మాట్లాడే హక్కు తనకు ఉందని, ఏ నిబంధనలు తనను అడ్డుకోలేవని రాహుల్ గాంధీ అన్నారు. చైనాతో సంబంధాలపై మాట్లాడేందుకు ఏం రూల్స్ అడ్డు ఉన్నాయో చెప్పాలని రాహుల్ స్పీకర్‌ను కోరారు.

## జాతీయ భద్రతకు సంబంధించిన విషయం మాట్లాడుతుంటే అడ్డుకున్నారు

భారత సరిహద్దుల్లోకి చైనా సైన్యం చొరబడిందనేది తాను చెప్పిన మాట కాదని, స్వయంగా ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే తన పుస్తకంలో రాశారని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఈ పుస్తకం బయటకు వస్తే అసలు విషయాలు ప్రజలకు తెలిసిపోతాయనే భయంతో ఆ పుస్తక ప్రచురణను కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆరోపించారు. పార్లమెంట్‌లో జాతీయ భద్రతకు సంబంధించిన విషయాన్ని మాట్లాడాలని యత్నిస్తే తనను అడ్డుకున్నారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ అన్నారు. భారత సరిహద్దుల్లోకి చైనా సైన్యం చొరబడుతోందనేవి తాను చెప్పే మాటలు కాదని, స్వయంగా ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణే తన పుస్తకంలో రాశారని వెల్లడించారు. ఈ పుస్తకం బయటకు వస్తే అసలు విషయాలు ప్రజలకు తెలిసిపోతాయనే భయంతో ఆ పుస్తక ప్రచురణను కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆరోపించారు. లోక్‌సభ వాయిదా పడిన అనంతరం బయట మీడియాతో మాట్లాడిన రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. నరవణే రాసిన పుస్తకం పబ్లిష్ అయితే ప్రభుత్వ నేతలు మన సైన్యాన్ని ఎలా నిరాశపరిచారనే విషయాలు ప్రజలు తెలుసుకుంటారని రాహుల్ గాంధీ తెలిపారు. డోక్లాం అంశంలో ఆర్మీ మాజీ చీఫ్ రిటైర్డ్ జనరల్ ముకుంద్ నరవణే ప్రధాని మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ఏం మాట్లాడారో చెప్పేందుకు యత్నించానని పేర్కొన్నారు. అవి మాట్లాడితే అంతా తెలిసిపోయేదని తనను ఎందుకు మాట్లాడనివ్వట్లేదని కేంద్రాన్ని ప్రశ్నించారు.

"నన్ను మాట్లాడనివ్వడం లేదు. నేను కేవలం రెండు మూడు వాక్యాలు మాత్రమే మాట్లాడాల్సి ఉంది. అవి మాట్లాడితే అంతా తెలిసిపోతుంది. కానీ నన్ను మాట్లాడనివ్వలేదు. ఇది జాతీయ భద్రతకు సంబంధించిన విషయం. ఇవి ఆర్మీ మాజీ చీఫ్ చెప్పిన మాటలు. రాజ్‌నాథ్ సింగ్‌తో, ప్రధాని మోదీతో ఆయన జరిపిన సంభాషణ. నేను చెప్పేదల్లా ఒక్కటే, ఆర్మీ మాజీ చీఫ్ ఏం రాశారో, రాజ్‌నాథ్ సింగ్, ప్రధాని మోదీ ఆయనకు ఎలాంటి ఆదేశాలు ఇచ్చారో ఆ విషయాలను సభలో చెప్పాలనుకుంటున్నాను. ఎందుకు వాళ్లు ఇంతలా భయపడుతున్నారో అర్థం కావడం లేదు."

"ఇది నేను చెప్పింది కాదు, మాజీ ఆర్మీ చీఫ్ ఒక పుస్తకంలో రాశారు. అయితే, ఆ పుస్తకాన్ని ప్రచురించేందుకు అనుమతించడం లేదు. అది అలాగే పక్కకు పడిపోయింది. ఆర్మీ చీఫ్ దృక్కోణాన్ని వెల్లడిస్తుంది. అయినా ఆర్మీ చీఫ్ చెప్పినదానికి ఎందుకు భయపడుతున్నారు. దాని నుంచి మనం ఏదో ఒకటి నేర్చుకుంటాం. కచ్చితంగా, మనం ప్రధానమంత్రి, రాజ్‌నాథ్ సింగ్ గురించి మాత్రం ఏదో ఒకటి తెలుసుకుంటాం. అలాగే మన సైన్యాన్ని దేశ రాజకీయ నాయకత్వం ఎలా నిరాశపరిచిందో కూడా నేర్చుకుంటాం. నరవణే తన పుస్తకంలో ప్రధానమంత్రి, రాజ్‌నాథ్ సింగ్ గురించి స్పష్టంగా రాశారని నేను చెబుతున్నాను. అది ఒక వ్యాసంలో వచ్చింది. నేను ఆ వ్యాసాన్ని ఆధారంగా చూపిస్తున్నాను. వారు నన్ను మాట్లాడనివ్వడం లేదు. వారు భయపడుతున్నారు, ఎందుకంటే అది బయటకు వస్తే, నరేంద్ర మోదీ, రాజ్‌నాథ్ సింగ్ వాస్తవ విషయాలు ప్రజలకు అర్థమవుతాయి." అని రాహుల్ గాంధీ అన్నారు.

**ఎందుకు భయపడుతున్నారు?: ప్రియాంక గాంధీ**

మరోవైపు రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై ఆయన సోదరి, కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకా గాంధీ స్పందించారు. రాహుల్ మాట్లాడుతున్న మాటల్లో నిజం లేకపోతే, వాటికి సరైన ప్రామాణికత లేకపోతే కేంద్ర ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. పుస్తకంలోని ఒక్క లైన్ గురించి రాహుల్ ప్రస్తావించగానే అధికార పక్ష సభ్యులు అంత ఆగ్రహానికి గురవ్వాల్సిన అవసరం ఏముందని అన్నారు.

ప్రభుత్వం అతిగా స్పందించింది: శశిథరూర్ అటు రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై లోక్‌సభలో ప్రభుత్వ పక్షం అతిగా స్పందించిందని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అన్నారు. "రాహుల్ లేవనెత్తాలనుకున్న విషయం ప్రజలకు తెలిసిందే. ఆయన ఓ మ్యాగజైన్‌లో ప్రచురితమైన కథనం ఆధారంగా మాట్లాడారు. సంబంధిత పుస్తకం ఇంకా ప్రచురితం కాలేదని ప్రభుత్వం అభ్యంతరం చెప్పే బదులు ఆయనకు మాట్లాడే అవకాశం ఇవ్వాల్సింది" అని అన్నారు.

## పదో తరగతి విద్యార్థులపై25 శాతం అకడమిక్ భారాన్నితగ్గించిన కేరళ ప్రభుత్వం

**కేరళ :** విద్యారంగంలో ముందుండే రాష్ట్రంగా గుర్తింపు తెచ్చుకున్న కేరళ.. మరో కీలక మార్పు దిశగా అడుగులేయబోతుంది. పదో తరగతి విద్యార్థులపై అకడమిక్ భారాన్ని తగ్గించేందుకు 25 శాతం సిలబస్ తగ్గించాలని నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని కేరళలోని కొల్లాంలో శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి వి.శివకుట్టి ప్రకటించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచే ఈ నిర్ణయం అమలవుతుందని ఆయన వెల్లడించారు.విద్యార్థులపై ప్రస్తుతం సిలబస్ ఎక్కువగా ఉండటంతో ఒత్తిడి పెరుగుతోంది. దీంతో సిలబస్ తగ్గించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు అక్కడి ప్రభుత్వాన్ని చాలాకాలంగా కోరుతున్నారు. ఈ నేపథ్యంలో నిపుణుల సూచన మేరకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి పదో తరగతి సిలబస్‌ను 25 శాతం తగ్గించనున్నారు. ఇందుకు సంబంధిత కమిటీ ఆమోదం తెలిపిందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం ఉన్న సిలబస్‌లో 25 శాతం తగ్గుతుందని, అయితే, కంటెంట్ మాత్రం మారకుండా చూసుకుంటున్నామన్నారు. విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్యను అందించాలని, ఒత్తిడి తగ్గించాలనే లక్ష్యంతోనే, విశాల దృక్పథంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా, స్టూడెంట్ ఫ్రెండ్లీ ఎడ్యుకేషన్ అందిస్తామన్నారు.మరోవైపు సిలబస్ తగ్గించడం ద్వారా విద్యావ్యవస్థ బలహీనమవుతుందంటూ, ప్రమాణాలు దెబ్బతింటాయంటూ కొందరు నిపుణులు, పేరెంట్స్ చేస్తున్న వాదనను మంత్రి తప్పుబట్టారు. అలాంటి వాదనలో నిజం లేదని, ఏ సిలబస్ తొలగించినా జాగ్రత్తగా, బాధ్యతగా చేస్తామన్నారు. సిలబస్‌లోని కీలక, మూల అంశాల్ని తొలగించబోమన్నారు. అయితే, ప్రతి స్థాయిలో ఏ అంశం మరోసారి రాకుండా చేయడం ద్వారా సిలబస్ తొలగిస్తామని హామీ ఇచ్చారు. దీనివల్ల పిల్లలపై

# పదకొండవ వార్డులో కాంగ్రెస్ గర్జన..
# అభివృద్ధికి ‘హస్తం’ముద్ర వేయాలన్న ప్రజల నినాదం.!

**రామయంపేట,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** రామయంపేట మున్సిపల్ ఎన్నికల సమరంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఊపందుకుంది. మున్సిపాలిటీలోని పదకొండవ వార్డులో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి డాకి శ్యామల స్వామి ఇంటింటా తిరుగుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. అభ్యర్థి ప్రచారం రాజకీయ ప్రచారాన్ని దాటిప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబంగా మారుతోంది. ఈ ప్రచారంలో మున్సిపల్ కాంగ్రెస్ ఇంచార్జ్ మైపాల్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి సరాఫ్ యాదగిరి పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు సూటిగా,స్పష్టంగా వివరించారు. పేదల జీవన ప్రమాణాలు మార్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు రామయంపేటకు ఎంత అవసరమో వివరించారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...**

“రామయంపేట మున్సిపాలిటీ నిజంగా అభివృద్ధి



చెందాలంటే అది కాంగ్రెస్‌తోనే సాధ్యం..కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటే నిధుల వర్షం కురిపించి పట్టణాన్ని రూపురేఖలు మార్చుతాం”అని హామీ ఇచ్చారు.ప్రత్యేకంగా మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ సహకారంతో రామయంపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు,పారిశుధ్యం,సంక్షేమ పథకాల



అమలులో రామయంపేటను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని నేతలు తెలిపారు.ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని “అభివృద్ధికి కాంగ్రెస్‌డనమ్మకానికి కాంగ్రెస్”అనే నినాదాన్ని బలంగా వినిపించారు.పదకొండవ వార్డులో ప్రజల స్పందన చూస్తేడఈసారి కాంగ్రెస్‌కు స్పష్టమైన ఆధిక్యం దక్కుతుందన్న విశ్వాసం పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది.

# మహాత్మా గాంధీ సమగ్ర జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి

**కేంద్ర బడ్జెట్లో 90 శాతం నిధులు కేటాయించి ఉపాధి కల్పించాలి**
**ఏఐపీకేఎంఎస్ డిమాండ్**

**నారాయణ పేట,ఫిబ్రవరి02(సూర్య రేఖ):–** నారాయణపేట జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్లో ఏర్పాటుచేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీని నిర్వీర్యం చేసేందుకై కుట్ర చేస్తుందని,అందులో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పేరును వికసిత్ రాంజీ అని పేరు మార్చి వేశారని ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో కూడా ఉపాధి కూలీలకు విజ్ఞప్తి వికసిద్భారత్ రాంజీ పథకానికిఎలాంటి నిధులు పెంచకపోవడం శోచనీయమన్నారు. పాత పద్ధతిలోనే 90 శాతం నిధులు కేటాయించి మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలన్నారు. నేటి బడ్జెట్ పరిశీలిస్తే రాంజీ పథకానికి రామ్ రామ్ పలికే విధంగా ఉందన్నారు. ఉపాధి కల్పన నిరుద్యోగులకు మహిళలకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే కూలీలకు ఈ బడ్జెట్లో ఉపాధి గ్యారెంటీ లేకుండా పోయిందన్నారు. ఉపాధి కల్పనలో తీవ్రంగా వెనుకబడిపోయిందన్నారు. మౌలిక సదుపాయాల కోసం అభివృద్ధి పై లక్షల కోట్లు ఖర్చు చేస్తామన్న ప్రభుత్వం పెట్టుబడులు కేవలం యంత్రాలకు కలెక్టర్లకు మాత్రమే మేలు చేసే విధంగా ఉన్నాయన్నారు. రైతాంగానికి కార్మిక వర్గానికి తీవ్రంగా నష్టం కలిగించే విధానా లను తీసుకురావడంతో పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు అనుకూలమైన ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కర్షక కార్మిక ప్రజా వ్యతిరేక విధానా లను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మె కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఆ కూలీలకు 125 రోజులు కు పెంచామని గొప్పగా చెబుతున్నారని,రూ.307 దినసరి కూలిగా పెంచినట్లు ప్రకటించారు. నిత్యవసర




సరుకుల ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలన్నారు. సంవత్సరానికి 200 రోజులు పని ఇవ్వాలన్నారు. రోజు కూలి రూ.800 పనికి తగ్గ వేతనం ప్రతికూలికి చెల్లించాలని డిమాండ్ చేశారు. పనిచేసిన కూలీలకు వారానికి వారం వేతనాలు ఇవ్వడం లేదన్నారు. పనిచేసే చోట కనీస సౌకర్యాలు కల్పించాలని జీవన భద్రత కరువై వలస బాట పడుతూనే ఉన్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ గ్యారెంటీ పథకాన్ని చేయాలని డిమాండ్ చేశారు. ఆత్మనిర్భరత స్వాలంబన పేరిట బిజెపి చేసే విధానాలు దేశంలో కార్పొరేట్లకు ప్రయోజనాలను కాపాడే విధంగా ఉన్నాయన్నారు. పెట్టుబడిదారుల రూ.26 లక్షల కోట్ల అప్పులను రద్దుచేసి రైతాంగానికి మొండి చేయి చూపిందన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతాంగ ప్రజల విధానాలకు వ్యతిరేకంగా విశాల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు హాజీ మాలంగ్,జీ వెంకట్రాములు జిల్లా కార్యదర్శి ప్రశాంత్,జిల్లా సహాయ కార్యదర్శి కే మల్లేష్,జిల్లా కమిటీ సభ్యులు వెంకటయ్య,వెంకట్ రాములు పాల్గొన్నారు.

# బీ ఫామ్ కోసం బలప్రదర్శనలు

**అదిలాబాద్ :** మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల కార్పొరేషన్‌తో పాటు బెల్లంపల్లి, చెన్నూర్, క్యాతనపల్లి, లక్షెట్టిపేట మున్సిపాలిటీల్లో ఎన్నికల వేడి రాజుకుంటుంది. స్క్రూటినీ అనం తరం అభ్యర్థులందరు వార్డుల వారిగా ఎంత మంది బరిలో ఉన్నారు, ఆయా పార్టీల నుం చి ఎంత మంది నామినేషన్లు వేశారు, ఇందు లో పార్టీ బీ ఫారంలు సమర్పించిన వారెందరు, ఇంకా ఎంత మందికి బీ ఫారంలు కావాలి, వారంతా ఇండిపెండెంట్లుగా బరిలో నిలబడితే వార్డులో ఏ కాలనీలోని ఎన్ని ఓట్లు చీల్చుతారు, వారిని తమవైపు తిప్పుకుంటే ఎన్ని ఓట్లు ప్లస్ అవుతాయని అభ్యర్థు లు అంచనాలు వేయడంతో పాటు సొంత పార్టీలో రెబల్ లను విత్ డ్రా చేయించేందుకు వారి దగ్గరి బంధువులతో, స్నేహితుల తో మంతనాలు జరుపుతున్నారు. ఇప్పటి వరకు పెట్టిన ఖర్చుతో పాటు అదనంగా ఫలానా వరకు ఇస్తామని రాయబారాలు నడిపిస్తున్నారు. జిల్లాలో 149 డివిజన్, వార్డులకు 1599 నామినేషన్లు రాగా స్క్రూటినీ అనంతరం 1061 మంది అభ్యర్థులకు చెందిన 1177 నామినేషన్లు ఆమోదం పొందాయి. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లకు 362 మంది అభ్యర్థుల 386 నామినేషన్లు ఆమోదం పొందగా ఇందులో కాంగ్రెస్ నుంచి 77 నామినేషన్ లు, బీఆర్ఎస్ నుం చి 98, బీజేపీ నుంచి 108, ఆప్ నుంచి 10, బీఎస్పీ నుంచి తొమ్మిది, ఏఐఎంఎం నుంచి రెండు, సీపీఎం నుంచి రెండు, ఇతర పార్టీల నుంచి 44, ఇండిపెండెంట్ల 36 నామినేషన్లు ఆమోదం పొందాయి. అలాగే బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 34 వార్డులకు 252 మంది అభ్యర్థుల 279 నామినేషన్లు ఆమోదం పొందాయి. ఇం దులో కాంగ్రెస్ నుంచి 123 నామినేషన్ లు, బీఆర్ఎస్ నుంచి 81, బీజేపీ నుంచి 27, బీఎస్పీ నుంచి 10, ఏఐఎంఎం నుంచి రెం డు, ఇతర పార్టీల నుంచి 15, ఇండిపెండెంట్ల నుంచి 21 నామినేషన్లకు ఆమోదం లభించాయి, చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డులకు 154 మంది అభ్యర్థుల 171 నామినేషన్లు ఆమో దం పొందగా కాంగ్రెస్ నుంచి 56, బీఆర్ఎస్ నుంచి 36, బీజేపీ నుంచి 24, ఆప్ నుంచి ఇద్దరు, బీఎస్పీ, సీపీఎంల నుంచి ఒక్కొక్కటి, ఇతర పార్టీల నుంచి 14, ఇండిపెండెంట్లు 37 నామినేషన్లు ఆమో దం పొందాయి.



క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డుల కు 193 మంది అభ్యర్థుల 241 నామినేషన్లకు ఆమో దం లభిం చగా కాంగ్రెస్ నుంచి 88, బీఆర్ఎస్ నుంచి 53, బీజేపీ నుంచి 33, బీఎస్పీ నుంచి ముగ్గు రు, సీపీఎం నుంచి రెండు, ఇతర పార్టీల నుంచి 29, ఇండిపెండెంట్లు 33 నామినేషన్లు పొం దాయి. అలాగే లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డులకు 100 మంది అభ్యర్థుల నుంచి 100 నామినేషన్లు ఆమో దం పొందగా కాంగ్రెస్ నుంచి 25, బీఆర్ఎస్ నుంచి 32, బీజేపీ నుంచి 25, బీఎస్పీ నుంచి మూడు, సీపీఎం నుంచి మూడు, ఇతర పార్టీల నుంచి నాలుగు, ఇండిపెండెంట్ల 8 నామినేషన్లకు ఆమోదం లభించాయి. జిల్లాలో ఇప్పటి వరకు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు మాత్రమే విలేకరుల సమావేశం పెట్టి మంచిర్యాల కార్పొరేషన్‌తో పాటు లక్షెట్టిపేట మున్సిపాలిటీల కాంగ్రెస్ అభ్యర్థుల పేర్లను వెల్లడించారు. ఈ రెండింటిలో ప్రకటించిన అభ్యర్థులు మినహా మిగితా అందరు ఇండిపెండెంటుల కిందకే రానున్నారు. బెల్లంపల్లి మున్సిపాలిటీతో పాటు చెన్నూర్, క్యాతనపల్లి మున్సిపాలిటీల అభ్యర్థులను ఆయా నియోజక వర్గ ఎంఎల్ఏలు ఇంత వరకు ప్రకటించలేదు. మరో వైపు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు సైతం అభ్యర్థుల పేర్లు ప్రకటించాల్సి ఉంది. పార్టీలన్నింటికి బీ ఫారాలు సమర్పించేందుకు ఈ నెల మూడవ తేదీ వరకు సమ యం ఉండటంతో ఆయా పార్టీలు బీ ఫారా లు అందజేసిన అనంతరం పార్టీ గుర్తులపై పోటీలో ఎంత మంది ఉంటారో, స్వతంత్ర అభ్యర్థులుగా ఎంత మంది బరిలో ఉంటా రో తేలనుంది. పార్టీ అదిష్టానం నుంచి ఖచ్చితమైన హామీ తీసుకున్నవారు ప్రచారం చేసుకుంటుండగా ఇప్పటికీ నామినేషన్లు వేసిన చాలా మంది అభ్యర్థులు ఎంఎల్ఏల, పార్టీ పెద్దల చుట్టూ తిరుగుతున్నారు. డివిజన్, వార్డుల్లో పోటీలో ఉంటున్న అభ్యర్థులను విత్ డ్రా చేయించేందుకు కార్పొరేటర్, కౌన్సిలర్ పదవి ఆశిస్తున్న వారు శరవిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. డివిజన్, వార్డు ఆధారంగా రేట్లు మాట్లాడుకుంటున్నారు. పార్టీలో సంవత్సరాల తరబడి పని చేసినా గుర్తింపునకు నోచుకొని, పార్టీ రెబల్ అభ్యర్థులను కలిసి విత్ డ్రా చేసుకొని మద్దతు ఇవ్వాలని, ఇప్ప టి వరకు పెట్టిన ఖర్చులతో పాటు గుడ్ విల్ గా ఇన్ని లక్షలు ఇస్తామని, సహకరించాలని వేడుకుంటున్నారు. వీరిలో ఎవరు విత్ డ్రా అవుతారో వేచి చూడాల్సిందే.

## హుందాగా తప్పుకుంటే కొంతైనా మీ గౌరవం నిలబడేది

-మొదటిపేజీ తరువాయి

నింపిన వారే గొప్ప నాయకులు అవుతారని చెప్పారు. రావి నారాయణరెడ్డికి సముచిత గౌరవం ఇవ్వడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. తెలంగాణలో పదవులన్నీ కేసీఆర్ కుటుంబం అనుభవించిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. వందల ఎకరాల ఫాంహౌస్‌లు, వేల కోట్ల వ్యాపారాలు మీకే వచ్చాయని, బీఆర్ఎస్ నేతలు చేయాల్సిన తప్పులన్నీ చేశారని దుయ్యబట్టారు. మీరు జాతిపిత ఎలా అవుతారు? ఉద్యమకారులు ఎలా అవుతారు? అని నిలదీశారు. ప్రజలు తిరస్కరించినపుడు నాయకులు అర్థం చేసుకోవాలని, బీఆర్ఎస్ నేతలు ప్రజల తిరస్కారానికి గురయ్యారని హితువు పలికారు. ప్రజలే తప్పు చేశారని చెబితే ఇదెక్కడి ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య విలువలు గుర్తించి ప్రజాక్షేత్రం నుంచి తప్పుకుంటే గౌరవం నిలబడుతుందని, నేరాలు చేస్తాం. ప్రశ్నించవద్దని మీరెలా అంటారని ప్రశ్నించారు. అధికార దుర్వినియోగం చేసి వేల కోట్లు, వందల ఎకరాలు సంపాదించారని ఆరోపించారు. అక్రమమార్గాలు ఎంచుకున్నప్పుడు ప్రజాస్వామ్య బద్ధంగా విచారణ తప్పదని స్పష్టం చేశారు. నేరాలను విచారించవద్దని ఎక్కడా లేదని, గతంలో శిబూసోరెన్ విచారణ ఎదుర్కోలేదా? లాలూ, జయలలిత, యడియూరప్ప విచారణ ఎదుర్కోలేదా? ప్రశ్నించారు.

**ఇది ఉద్యమకారుడి లక్షణం కాదు**

ఈ మధ్య తెలంగాణ జాతిపిత అని కొందరు వాళ్లకు వాళ్లే రాసుకుంటున్నారని, ఉద్యమకారులం అని వాళ్లే చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పోలీసులు చిన్న నోటీసులు ఇస్తే జాతిపితకు నోటీసులు ఇస్తారా అంటున్నారని, ఆనాడు గాంధీజీ పదవులు త్యాగం చేసి దుర్మార్గుల తూటాలకు ప్రాణాలు వదిలారని గుర్తు చేశారు. ఇప్పుడు జాతిపిత అని చెప్పుకుంటున్న వాళ్లు ఏం చేశారని, తెలంగాణ ఉద్యమం నడిపించిన ప్రొ.కోదండరామ్ ఉద్యమకారుడు కాదా? ప్రశ్నించారు. “తలుపులు బద్ధలు కొట్టి కోదండరామ్‌ను అరెస్టు చేసింది మీ పాలనలో కాదా?, అప్పుడు ఉద్యమకారులు గుర్తుకురాలేదా?“ అని నిలదీశారు. పోలీసులు తలుపులు బద్ధలు కొట్టి కేసీఆర్‌ను తీసుకురాలేదు కదా అని అడిగారు. నోటీసులు ఇచ్చి కేసీఆర్‌ను విచారణకు పిలిచారని, రావి నారాయణరెడ్డి లాంటి వారు తెలంగాణ కోసం సర్వం కోల్పోయారని, పదవులు, వేల కోట్లు సంపాదించిన మీరు ఉద్యమకారులు ఎలా అవుతారని ప్రశ్నించారు. ప్రజలు మిమ్మల్ని తిరస్కరించినప్పుడు అర్థం చేసుకోవాలని హితువు పలికారు. హుందాగా తప్పుకుంటే కొంతైనా మీ గౌరవం నిలబడేదని అన్నారు. ఇదెక్కడి ఉద్యమకారుడి లక్షణం, ఇదెక్కడి జాతిపిత లక్షణమని నిలదీశారు. అక్రమమార్గం ఎంచుకున్న వారు ప్రజాస్వామ్యంలో విచారణ ఎదుర్కోవాల్సిందేనని వెల్లడించారు. “ఈ మధ్య తెలంగాణ జాతిపిత అని కొందరు వాళ్లకు వాళ్లే రాసుకుంటున్నారు. ఉద్యమకారులం అని వాళ్లే చెప్పుకుంటున్నారు. పోలీసులు చిన్న నోటీసులు ఇస్తే జాతిపితకు నోటీసులు ఇస్తారా అంటున్నారు. తెలంగాణ ఉద్యమం నడిపించిన ప్రొ.కోదండరామ్ ఉద్యమకారుడు కాదా?తలుపులు బద్ధలు కొట్టి కోదండరామ్‌ను అరెస్టు చేసింది మీ పాలనలో కాదా? అప్పుడు ఉద్యమకారులు గుర్తుకురాలేదా? పోలీసులు తలుపులు బద్ధలు కొట్టి కేసీఆర్‌ను తీసుకురాలేదు కదా? నోటీసులు ఇచ్చి కేసీఆర్‌ను విచారణకు పిలిచారు.“

**అత్యంత ముఖ్యమైనదిగా భావిస్తాను**

రావి నారాయణ రెడ్డి నేషనల్ అవార్డు పొందడం అత్యంత ముఖ్యమైనదిగా భావిస్తానని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఎన్నో అవార్డులు వచ్చినప్పటికీ ఇది ఎంతో గొప్పదిగా ప్రత్యేక మైనదని తెలిపారు. రావి నారాయణ రెడ్డి నిత్య చైతన్య స్ఫూర్తి కలిగిన వ్యక్తి అని, ఆస్తులను ప్రజలకు పంచిన మహానుభావులని కొనియాడారు. తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సీపీఐ నేతలు చాడ వెంకటరెడ్డి, నారాయణ , పల్లా వెంకట రెడ్డి , అజీజ్ బాషా, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, తెలుగు యూనివర్సిటీ మాజీ వీసీ ఎస్వీ సత్యనారాయణ, అమర వీరుల స్మారక ట్రస్టు కార్యదర్శి కంది మల్ల ప్రతాప్ రెడ్డి, సంగీత దర్శకుడు వందే మాతరం శ్రీనివాస్ హాజరయ్యారు.

## సంక్షేమం + అభివృద్ధి = నేటి బడ్జెట్’

**హైదరాబాద్:** కేంద్ర బడ్జెట్‌పై బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశంసలు కురిపించారు. ఇది దేశాన్ని అద్భుతంగా ముందుకు నడిపించే బడ్జెట్ అంటూ కొనియాడారు. ఆర్థిక క్రమశిక్షణతో దేశాన్ని ఈ బడ్జెట్ ముందుకు నడిపిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. ‘ఉపాధి అవకాశాలను, మౌలిక వసతులకు పెద్దపీట వేసిన బడ్జెట్. రక్షణ, రైల్వే, ఫార్మా, అగ్రికల్చర్, మహిళా సంక్షేమానికి పెద్దపీట.‘గ్లోబల్ బయోఫార్మా మ్యానుఫ్యాక్చరింగ్ హబ్’గా భారతదేశం ఎదగడంలో హైదరాబాద్ కీలకపాత్ర. వికసిత్ భారత్ రూరల్ అజీవికా మిషన్ – గ్రామీణ్ కి నిధుల పెంపు. ఉచితం కంటే ఉపాధి అవకాశాలు కల్పించడమే బడ్జెట్ లక్ష్యం. గ్రామీణ, పట్టణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే బడ్జెట్. నవ భారత యువత భవిష్యత్‌కు పెట్టుబడి ఈ బడ్జెట్. సంక్షేమం + అభివృద్ధి = నేటి బడ్జెట్’ అని స్పష్టం చేశారు బండి సంజయ్.

## తెలంగాణకు అప్పుడే తాడిచెర్ల-1 గనులు కేటాయించాం

తాడిచెర్ల–1 బొగ్గు గనుల విషయంలో కేంద్ర ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. 2015 ఆగస్ట్ 31న తెలంగాణ విద్యుత్ సంస్థకు దీనిని కేటాయించినట్లు తెలిపింది. ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాజ్యసభలో వెల్లడించారు. 2019 మార్చిలో ఉన్నత స్థాయి కమిటీ నివేదిక ఆమోదం అనంతరం, 2020 జూన్ నుంచి బొగ్గు గనుల కేటాయింపుల ప్రక్రియ మారినట్లు తెలిపారు. రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తాడిచెర్ల కోల్ బ్లాక్ గురించి కేంద్రమంత్రి స్పందించారు. రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ కేంద్ర బడ్జెట్‌పై అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి 2026–27 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేటాయింపులు లేవని, ఇది తెలంగాణ ప్రజలను నిరాశపరిచిందని అన్నారు. ఖ2020 జూన్ నుంచి బొగ్గు వేలం ప్రక్రియలో ప్రభుత్వరంగ సంస్థలకు బొగ్గు బ్లాక్‌లు కేటాయించలేదని తమిళనాడుకు చెందిన ఎంపీ డాక్టర్ తంబిదురై అన్నారు. వేలం ప్రక్రియలో రాష్ట్రాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా, ప్రైవేటు రంగ కొనుగోలుదారులకు కట్టపెడుతున్నారని ఆరోపించారు. దీంతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందిస్తూ, తెలంగాణ విద్యుత్ సంస్థకు తాడిచెర్ల–1 బొగ్గు గనులను కేటాయించినట్లు తెలిపారు.

## రిజిస్ట్రేషన్లతో భారీగా ఆదాయం

**హైదరాబాద్ :** తెలంగాణలో భూముల ధరలు భారీగా పెరిగాయి. దీంతో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు రికార్డు స్థాయిలో ఆదాయం వచ్చింది. 2025–26 ఆర్థిక సంవత్సరంలో జనవరి 15 నాటికి రూ.11,957.30 కోట్ల రాబడి వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఒక్క డిసెంబర్ నెలలోనే రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ.1,391.30 కోట్ల ఆదాయం వచ్చి చేరినట్లు అధికారులు వెల్లడించారు.తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగం మరోసారి పుంజుకుంటోంది. హైదరాబాద్ పట్టణంతో పాటు శివారు ప్రాంతాలు, జిల్లాల్లోనూ ఇళ్ల స్థలాలు, ఫ్లాట్ల కొనుగోళ్లు పెరుగుతున్నాయి. 2025–26 ఆర్థిక సంవత్సరంలో ఒక్క డిసెంబరు నెలలోనే రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వానికి రూ.1,391.30 కోట్ల ఆదాయం వచ్చింది. ఇప్పటివరకు నమోదైన రాబడిలో మే నెలలో వచ్చిన రూ.1,390 కోట్లు అధికం. తాజాగా డిసెంబరులో ఆ రికార్డును అధిగమించింది. దీంతో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ వార్షిక రికార్డులను కూడా అధిగమించి అత్యధిక రాబడిని నమోదు చేసింది.ఈ ఆర్థిక సంవత్సరంలో జనవరి 15 నాటికే రూ.11,957.30 కోట్ల రాబడి వచ్చినట్లు అధికారులు తెలిపారు. గతంలో అత్యధిక రాబడి 2022–23లో రూ.11,806.34 కోట్లు కాగా.. ఆ రికార్డు తుడిచిపెట్టుకుపోయింది. ఈ ఆర్థిక సంవత్సరంలో జనవరి 15 నాటికి స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ పరిధిలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 13.42 లక్షల దస్తావేజులు రిజిస్ట్రేషన్ అయినట్లు అధికారులు తెలిపారు. 2022–23లో 16.12 లక్షల దస్తావేజుల రిజిస్ట్రేషన్లు జరిగినప్పటికీ ఈ ఆర్థిక సంవత్సరం వచ్చినంత రాబడి అప్పుడు రాలేదు.దానికి కారణం భూముల ధరలు తక్కువగా ఉండటం. ప్రస్తుతం భూముల ధరలు భారీగా పెరగడంతోపాటు హైదరాబాద్ శివారు, చుట్టు పక్కల జిల్లాల్లో ఖరీదైన భూముల రిజిస్ట్రేషన్లు అధికమవడమే ఆదాయం పెరగటానికి కారణమని రిజిస్ట్రేషన్ల వర్గాలు చెబుతున్నాయి. నివాస గృహాలు, విల్లాలు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లతోపాటు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఇటీవల జరిగిన ఖరీదైన డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ల కారణంగా రాబడి గతం కంటే పెరిగి ఉండొచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. రానున్న రోజుల్లోనూ రియల్ ఎస్టేట్ రంగం పుంజుకునే అవకాశం ఉందని

# అట్టహాసంగా మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు





**మందమర్రి,ఫిబ్రవరి02(సూర్య రేఖ):-** గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం మండల స్థాయి సీఎం కప్ పోటీలను మండల కేంద్రంలోని సింగరేణి పాఠశాల మైదానంలో సోమవారం అట్టహాసంగా నిర్వహించారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ రాజేశ్వర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల తహశీల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ..విద్యతోపాటు క్రీడలకు సైతం సమయం కేటాయించాలని,లేనట్లయితే విద్యార్థుల కు మానసిక ఒత్తిడి పెరుగుతుందని అన్నారు. ఒత్తిడిని దూరం చేసి మానసిక ప్రశాంతతను చేకూర్చడం క్రీడలతోనే సాధ్యమని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శరీర దృఢత్వం స్నేహభావం పెంచుతాయని అన్నారు. మండల స్థాయి నుంచి ప్రపంచ స్థాయికి క్రీడాకారులు ఎదగాలని,సీఎం కప్ వంటి క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకొని ఒలింపిక్స్‌లో పతకాలు సాధించే లక్ష్యంతో ముందుకు సాగాలని క్రీడాకారులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ మాట్లాడుతూ..నిత్య జీవితంలో ఆటలు శారీరక,మానసిక ఆరోగ్యానికి ఎంతో అవసరం అని,ఇవి క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలు నిజాయితీ ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని అన్నారు.చిన్నప్పటి నుంచి ఆటల అలవాటు సామూహిక లక్ష్యసాధనను నేర్పడమే కాకుండా వ్యక్తిగత,వృత్తి,విద్యారంగాల్లో మెరుగైన ప్రదర్శనకు దోహదపడుతుందని అన్నారు.సీఎం కప్ పోటీలలో బాగంగా గ్రామ స్థాయి,మండల స్థాయి లో ఎంపికైన విద్యార్థులకు కోకో కబడ్డీ వాలీబాల్, ఫుట్ బాల్,అథ్లెటిక్స్,యోగ,కరాటే చెస్ ఆటలకు సంబంధించిన క్రీడా పోటీలను నిర్వహించామని ఇందులో ప్రతిభను చూపిన క్రీడాకారులను ఎంపిక చేసి జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పాఠశాలల పీఈటీలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మేయర్/చైర్మన్ ఎంపిక ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**





**మంచిర్యాల,ఫిబ్రవరి02(సూర్య రేఖ):-** సాధారణ మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా మేయర్/చైర్మన్ ఎంపిక ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ రాణి కుముదిని అన్నారు.సోమవారం హైదరాబాద్ నుండి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ శ్రీదేవి,ఇతర ఎన్నికల అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్ల లతో మున్సిపల్ ఎన్నికలలో భాగంగా మేయర్/చైర్మన్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ. 2వ సాధారణ మున్సిపాలిటీ/ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో నామినేషన్లు స్వీకరించడం జరిగిందని అభ్యంతరాలు ఉపసంహరణల అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల జాబితాను తయారు చేయడం జరుగుతుందని,వెంటనే గుర్తుల కేటాయింపు చేసి బ్యాలెట్ పేపర్లను ముద్రణకు సిద్ధంగా ఉండాలని తెలిపారు.11వ తేదీన ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని,12 రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే),13 వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.అనంతరం మేయర్లు/చైర్మన్ల ఎంపిక ప్రక్రియలో ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఇందులో భాగంగా ఎంపిక చేయబడిన అధికారులకు ఆన్లైన్ ద్వారా కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ..జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు 4 మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణ అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడుతున్నామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల అనంతరం మేయర్/చైర్మన్ ఎంపిక ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు జశ్వంత్ రాజేంద్రప్రసాద్,మహేష్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గులాబిమయమైన డబిల్ పూర్





**బీఆర్ఎస్ రోడ్డు షోలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి**




**మేడ్చల్,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని మైసిరెడ్డి పల్లి,డబిల్ పూర్ వార్డులలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొన్నారు.ఎమ్మెల్యే మల్లారెడ్డి రాకతో డబిల్ పూర్ వార్డు గులాబిమయంగా మారిపోయాంది.ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ...ఓటు అడిగే హక్కు కాంగ్రెస్ కు లేదని మల్లారెడ్డి అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం10 ఏండ్లు అధికారంలో ప్రజలకు మంచినీటి సౌకర్యం,నాణ్యమైన విద్యుత్ సౌకర్యం కల్పించిన ఘనత కెసిఆర్ కె దక్కుతుందన్నారు.అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైనదని అన్నారు.గ్రామాలలో మంచినీటి కటకటను ఎదుర్కొంటున్నారని మంచినీటి సమస్యను తీర్చే నాధుడే కరువయ్యాడని మండిపడ్డాడు.బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక్క సంక్షేమ పథకం కూడా ప్రజలకు చేరడం లేదని తెలిపారు.ఎల్లంపేట మున్సిపాలిటీలో 24వార్డులు కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.ఎక్కడికి వెళ్లినా జనం తండోపతండాలుగా వస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు.ఈ మున్సిపాలిటీలో కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలని కోరారు. తెలంగాణను తీసుకొచ్చిన కెసిఆర్ పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.సిట్ పేరుతో రాజకీయ వేధింపులకు పాల్పడుతున్నారని ఘాటుగా విమర్శించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జ్ వెంకట్ రెడ్డి,నాయకులు భాస్కర్ యాదవ్, దయానంద్ యాదవ్,మద్దుల శ్రీనివాస్ రెడ్డి,రాజ మల్లారెడ్డి,నవీన్ రెడ్డి,భాగ్యరెడ్డి,రామోదర్ రెడ్డి, రాజకుమార్,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌పై రైతు సంఘం అభిప్రాయం..




**బెల్లంపల్లి,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** రైతు సంఘం కార్యదర్శి కొండు బానేశ్ కేంద్ర బడ్జెట్‌పై తన అభిప్రాయాలను వెల్లడించారు. దేశవ్యాప్తంగా రైతులు ఎన్నో సంవత్సరాలుగా వ్యక్తం చేస్తున్న కొన్ని అంశాలు ఈ బడ్జెట్‌లో స్పష్టంగా ప్రస్తావనకు రాలేదని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి రంగాలకు కేటాయించిన నిధులు రైతుల అవసరాలకు ఇంకా మెరుగ్గా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానమంత్రి కిసాన్ నిధి,పంటల మద్దతు ధరలు,పంటల బీమా ఎరువుల సబ్సిడీ వంటి అంశాలపై రైతాంగంలో ఇంకా ఆశలు ఉన్నాయని తెలిపారు.వరి గోధుమ,పప్పు దినుసులు,నూనె గింజల ఉత్పత్తి చేసే రైతులకు స్థిరమైన ఆదాయం కల్పించే విధానాలు కొనసాగితే దేశ వ్యవసాయ రంగం మరింత బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డారు. రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా భవిష్యత్తులో మరిన్ని చర్యలు తీసుకోవాలని ఆశిస్తున్నామని ఆయన తెలిపారు.

## రాయికల్ వివేకవర్ధిని పాఠశాల నుండి ఎన్.సి.సి “ఏ సర్టిఫికెట్ “పరీక్షలో పాల్గొన్న 26మంది విద్యార్థులు





**రాయికల్,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా కేంద్రంలో 9వ తెలంగాణ బెటాలియన్ ఎన్.సి.సి కరీంనగర్ ఆధ్వర్యంలో కమాండింగ్ ఆఫీసర్ లెఫ్ట్ నేశీట్ కర్నల్ ఏకే జయంత నేత్రుత్వంలో నిర్వహించిన ఏ సర్టిఫికెట్ పరీక్షలో రాయికల్ వివేకవర్ధిని పాఠశాలకు చెందిన 26మంది ఎన్.సిసి క్యాడేట్స్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వివేకవర్ధిని పాఠశాలకు చెందిన అసోసియేషట్ ఎన్. సి.సి ఆఫీసర్ నవీన్ మాట్లాడుతూ...ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులైన ఎన్.సి.సి క్యాండిడేట్ట్సుపై చదువులు, ఉద్యోగ అవకాశాల కోసం ఐదు శాతం రిజర్వేషన్ ఉంటుందని తెలిపారు. ఇందులో రాత పరీక్ష ప్రాక్టికాల్ పరీక్ష నిర్వహించారు.ఫైరింగ్ సమయంలో తీసుకునే జాగ్రత్తలు వాటి విడిభాగాల గురించి కమాండింగ్ ఆఫీసర్ ఏకే జయంత క్యాండిడేట్స్ కు అర్థమయ్యే విధంగా వివరించారు.

## పార్టీ టికెట్ (బీ-ఫామ్) దక్కలేదనే మనస్థాపంకు గురైన కాంగ్రెస్ కార్యకర్త..

**పార్టీ జెండా మోసిన వారికి కాకుండా ఇతరులకు టికెట్ట..**
**జెండా మోసిన కార్యకర్తలకు పార్టీల్లో గుర్తింపు కరువు..**
**కాంగ్రెస్ పార్టీ నాయకుడు,న్యాయవాది ఎరుకల శంకరయ్య**



**చేవెళ్ల,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీకి సంవత్సరాల పాటు సేవ చేసిన టికెట్ దక్కకపోవడం దురదృష్టకరమని కాంగ్రెస్ పార్టీ నాయకుడు న్యాయవాది ఎరుకల శంకరయ్య ఆవేదన వ్యక్తం చేశారు.చేవెళ్ల మున్సి పాలిటీ 17వ వార్డు నుండి టికెట్ ఆశించినా ఆయన టికెట్ దక్కకపో వడంతో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ...తన కుటుంబం మూడు తరాలపాటు కాంగ్రెస్ పార్టీ సేవలో నిమగ్నమైందన్నారు.తాతతో పాటు తన తండ్రి తాను కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేసినట్టు తెలిపారు.ఎన్నడూ ఏ పదవిని ఆశించలేదని ప్రస్తుతం 17వ వార్డు ఎస్టీ కావడంతో టికెట్ ఆశించినట్లు తెలిపారు.అధిష్టానం తమ మనవిని కాదని ఇతర పార్టీ నుండి వచ్చిన వారికి టికెట్టు కేటాయించడం దురదృష్ట కరమన్నారు.పార్టీ జెండా మోసిన వారికి టికెట్టు అందించకపోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పార్టీకి కట్టుబడి ఉంటామని పార్టీని బలోపేతం చేసేందుకు తన సాయి శక్తులు కృషి చేస్తానని వెల్లడించారు. తనను పార్టీ అభ్యర్థిగా నిలిపేందుకు ప్రయత్నించిన ప్రతి నాయకునికి కార్యకర్తకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## జగిత్యాల జిల్లాకు నూతనంగా 135 మహిళా భవనాలు..

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**



**జగిత్యాల,ఫిబ్రవరి02 (సూర్యరేఖ)** జగిత్యాల జిల్లాలో 16 మండలా ల్లో 135 మహిళా సంఘాల సంఘ భవన నిర్మాణాలకు నిర్మాణ పత్రాలు,ప్రొసీడింగ్ లెటర్లు విడుదలైనట్టు కలెక్టర్ సత్య ప్రసాద్ ఒక ప్రకటన తెలిపారు.ఆయా మండలాల్లోని ఆయా సంఘాలకు ఈ ప్రొసీడింగ్ కాపీలు పంపించినట్టు పేర్కొన్నారు దీంతో జిల్లావ్యాప్తంగా మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, పిల్లల భద్రతే ఆపరేషన్ స్మైల్ లక్ష్యం

**అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ విజయవంతం..**
**కమీషనరేట్ పరిధిలో 166మంది బాలలకు విముక్తి..**
**20 కేసులు నమోదు**
**పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**మంచిర్యాల,ఫిబ్రవరి02(సూర్యరేఖ)**బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం ఒక ప్రకటనలో కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి సంవత్సరం రెండు సార్లు ఆపరేషన్ స్మైల్,ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమాల ద్వారా తప్పిపోయిన, వదిలివేయబడిన,అలాగే కిరాణా దుకాణాలు, మెకానిక్ షాపులు,హోటళ్ళు,వివిధ కంపెనీలు రోడ్లపై భిక్షాటన చేస్తున్న బాలలను గుర్తించి,వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం లేదా అవసరమైతే చిల్డ్రన్ హోమ్‌లకు పంపించడం జరుగుతుంది.దీనిలో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని పెద్దపల్లి మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులు సిబ్బంది అలాగే చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్,హెల్త్ డిపార్ట్మెంట్ తదితర ప్రభుత్వ శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించామని తెలిపారు.రామగుండం కమీషనరేట్ పరిధిలో ప్రతి డివిజన్‌కు ఒక ఎస్ఐ, నలుగురు సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి,ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ సంవత్సరం జనవరి1నుండి 31వరకు కమీషనరేట్ వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించగా, మొత్తం (166)మంది బాల బాలికలను గుర్తించినట్లు వెల్లడించారు.పెద్దపల్లి జిల్లా పరిధిలో బాలురు30, బాలికలు18,మొత్తం48 మందిని గుర్తించి,05 కేసులు నమోదు చేసి 05 మందిని అరెస్ట్ చేయడం జరిగిందని,అలాగే మంచిర్యాల జిల్లా పరిధిలో బాలురు93 బాలికలు25, మొత్తం118మందిని గుర్తించి,15 కేసులు నమోదు చేసి15 మందిని అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు.బాలల హక్కులను పరిరక్షించేందుకు ఆపరేషన్ స్మైల్ ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు గానీ,బాల కార్మికులుగా పనిచేస్తున్నట్లు గానీ,లేదా తప్పిపోయిన,



వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్1098(చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్) లేదా డయల్ 100కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.బాల కార్మికులను నియమించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆపరేషన్ స్మైల్‌ను విజయవంతం చేయడంలో పోలీస్ శాఖతో కలిసి కృషి చేసిన వివిధ శాఖల అధికారులు,సిబ్బందిని సీపీ అభినందించారు.

# ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో రామంతపూర్ యువత భారీ చేరికలు

**కాంగ్రెస్ లో భారీ ఎత్తున చేరికలు**

**ఉప్పల్,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గంలో రామంతపూర్ డివిజన్ భరత్ నగర్ లో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు.రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో భారీ సంఖ్యలో చేరారు.పార్టీలో చేరిన వారికి పరమేశ్వర్ రెడ్డి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల అమలతో అన్ని పార్టీల దృష్టి కాంగ్రెస్ వైపు మళ్లిందన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరినవారు రామంతపూర్ డివిజన్ భారత్ నగర్ రామరాజ్ వినీత్ మహేందర్,అజయ్ రాజేష్ విజయ్ అరుణ్ శేఖర్,విన్నూయాదవ్ లక్ష్మణ్ గౌతం సాయిబాబు క్రిస్నా కిషోర్,రాకేష్,యశ్వంత్, లక్కీకైన్ పవన్



సోనూ చింటూ తేజ శివుడు సందీప్ అఖిల్ సాయి సాయ,గణేష్,బరత్,నవీన్,ఆదర్శ్,కమల్,అభినవ్, తేజ పూర్ణ చెంద్ర,బాల్‌రాజ్ గౌశిక్ శాంతన్ సోమేష్ వినయ్ సాగర్ మోను జేషు రాకేష్ మహి రవి దినేష్ సాయి,క్రాంతి, చందు సృజన్ సుజిత్ చరణ్ బన్నీ శ్రీకాంత్ మరియు రామంతపూర్ నాయకులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ రఫిక్ టీపీసీసీ డెలిగేట్ మహమ్మద్ తోఫిక్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్



యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు కంది శ్రావణ్ రెడ్డి,ఉపేందర్ రెడ్డి,జిలీల్ పాషా,బుక్క సురేష్,గరికే సుధాకర్ శామ్యూల్ గుండమనేని భాస్కర్ గంగపుత్ర,పెద్దిరాజు సందీప్ భాస్కర్,సాగ శ్రీధర్,జిల్లు బురాన్ ముత్యాల బాబు,సీమగండ్ల జంగయ్య ముత్యాల జంగయ్య అంబిక మిట్టు గౌడ్ సచిన్ బుల్లెట్ అశోక్ చింటూ శంకర్ పెంటయ్య, యాదగిరి రాజమౌళి జంగారెడ్డి ఉదయ్ రవి జిల్లు, రాజు రామకృష్ణ నవీన్ సలీం రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# థ్యాంక్యూ రేవంతన్నా..ఉప్పల్ డివిజన్‌కు మరోసారి వరదలా నిధుల మంజూరు

**వివిధ అభివృద్ధి పనులకు రూ.10 కోట్లు**
**కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి**

**ఉప్పల్,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్‌కు మరోసారి భారీగా నిధులు మంజూరు అయ్యాయి.సీఎం రేవంత్‌రెడ్డి చొరవ, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి కృషి ఫలితంగా ఏకంగా వివిధ అభివృద్ధి పనులకు రూ.8.32 కోట్ల నిధులొచ్చాయి. వివిధ రకాల అభివృద్ధి పనులకు నిధులను మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ పెద్దలకు,అధికారులకు పేరుపేరున ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ధన్యావాదాలు తెలిపారు.మంజూరైన వివరాలను కార్పోరేటర్ వివరించారు.ఉప్పల్ న్యూభరత్‌నగర్ రూ.1కోటి 48 లక్షలు,ప్రధాన నాలా వరకు రూ.68 లక్షలతో బాక్స్ డ్రెయిన్ నిర్మాణం న్యూభారత్ నగర్ సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.80 లక్షలు,ఉప్పల్ లోని చాకలి బస్తీలో రూ.30 లక్షలతో పైప్ డ్రెయిన్ల పునర్నిర్మాణం ఉప్పల్ డివిజన్‌లోని చర్చికాలనీలో రూ.కోటి18 లక్షలతో దెబ్బతిన్న సీసీ రోడ్ల నిర్మాణం,ఉప్పల్ డివిజన్‌లోని శ్రీరమణపురంలో రూ.52 లక్షలతో దెబ్బతిన్న సీసీ రోడ్ల నిర్మాణం,ఉప్పల్ డివిజన్‌లోని




శ్రీరమణపురం ప్రాంతంలో రూ.95లక్షలతో దెబ్బతిన్న సీసీ రోడ్ల నిర్మాణం,ఉప్పల్ డివిజన్‌లోని కె.టి.ఆర్ నగర్‌లో రూ.కోటి15లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం,ఉప్పల్ లోని శాంతినగర్,సత్యనగర్‌లలో రూ.97లక్షలతో దెబ్బతిన్న సీసీ రోడ్ల నిర్మాణం,ఉప్పల్ పరిధిలోని విజయపురికాలనీలో రూ.58లక్షలతో దెబ్బతిన్న సీసీ రోడ్ల నిర్మాణం ఉప్పల్ లోని సాయిబాబాకాలనీ, హనుమసాయి నగర్‌లలో రూ.64 లక్షలతో దెబ్బతిన్న సీసీ రోడ్ల నిర్మాణం,ఉప్పల్ డివిజన్‌లోని లక్ష్మీ నారాయణ



వెంకటేశ్వర కాలనీలలో రూ.92 లక్షలతో దెబ్బతిన్న సీసీ రోడ్ల నిర్మాణం,ఉప్పల్ సౌత్ స్వరూప్ నగర్‌లో రూ.43లక్షలతో దెబ్బతిన్న సీసీ రోడ్ల నిర్మాణం, శ్రీశ్రీనగర్ కాలనీ(బీబీసాహెబ్ మక్తా)రూ.90 లక్షలతో దెబ్బతిన్న సీసీ రోడ్డు నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనట్లు కార్పొరేటర్ వెల్లడించారు.త్వరలోనే అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని వివరించారు.

## ఆశీర్వదించండి..అభివృద్ధి చేసి చూపిస్తా

**కుసునూరి లక్ష్మి**



**ఖమ్మం,ఫిబ్రవరి02 (సూర్యరేఖ)** 'నన్ను ఆశీర్వదించి గెలిపించండి. కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో 13వ వార్డును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తా'అని కౌన్సిలర్ అభ్యర్థి కుసునూరు లక్ష్మినాగేశ్వరరావు కోరారు. కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో 13వ వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ నుండి సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాఘమయిద యానంద్,ల ఆదేశాలతో కల్లూరు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు సహకారంతో 13 వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. వార్డు సభ్యులకు అభివృద్ధి చేసి,వారికి నిత్యం అందుబాటులో ఉంటామన్నారు.వార్డు అభివృద్ధికై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అందరికీ అదే విధంగా కృషి చేస్తామన్నారు.అభివృద్దే శ్రేయస్సుగా భావించి వస్తున్నానని,తనను ఆశీర్వదించి 13 వార్డు కౌన్సిలర్ గా గెలిపించాలని కుసునూరు లక్ష్మినాగేశ్వరరావు ఓటర్లను అభ్యర్థించారు. తనను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వార్డులోని మహిళలు ప్రచారంలో పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు.

## ఆశీర్వదించండి..అభివృద్ధి చేసి చూపిస్తా



**ఖమ్మం,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** తనను ఆశీర్వదించి గెలిపిస్తే,కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికలలో ఏడవ వార్డు అభివృద్ధిపథంలో నిలుపుతానని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అన్నారు.కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికలలో ఏడవ వార్డు కౌన్సిలర్ గా నాకు అవకాశం ఇచ్చిన బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య,లక్కినేని రఘు,ఆదేశాలతో కల్లూరు మున్సిపల్ చైర్మన్ గా పోటీ చేస్తున్నానని తెలిపారు.హన్మాతండా,గన్యా తండా లక్ష్మా తండా,ప్రజలు దీవించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## శ్రీనగర్ కాలనీలోని పెండింగ్ పనుల్లో వేగం పెంచండి..

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్**



**ఉప్పల్,ఫిబ్రవరి 02(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్లోని శ్రీనగర్ కాలనీలో పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తిచేయాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు.శ్రీనగర్ కాలనీ అధ్యక్షులు ఓం ప్రకాష్,కాలనీ అసోసియేషన్ సభ్యుల,తో జిహెచ్ఎంసి అధికారులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రనాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పర్యటించారు.నూతనంగా మంజూరైన పనులకు వెంటనే చేపట్టాల్సిందిగా జిహెచ్ఎంసి అధికారులను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిహెచ్ ఎంసి ఏ.ఈ రాజ్ కుమార్,వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్,శ్రీనగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి,అంజయ్య,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ లో ఎన్ఆర్ఈజిఎస్ కింద పనులు ప్రారంభం..



**కొల్చారం,ఫిబ్రవరి02 (సూర్యరేఖ)** కొల్చారం మండల రాంపూర్ గ్రామంలో సోమవారం పాఠశాల ప్రహరీగోడ నిర్మాణం పనులు ప్రారంభించారు. పనులను ఎన్ఆర్ఈజీఎస్ రూ. 10లక్షలతో ప్రారంభించాలని ఏఈ మారుతి తెలిపారు. అనంతరం సమాఖ్య భవన నిర్మాణం కోసం 2 చోట్ల స్థలాని పరిశీలించారు.ఈసందర్భంగా సర్పంచ్ నెల్లిరాజు సంగమేశ్వర్ మాట్లాడుతూ... ప్రభుత్వం నుంచి వచ్చి నిధులను సద్విని యోగం చేసుకోని,గ్రామాని అభివృధి బాటలో నడిపిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీశైలం, వార్డు సభ్యులు మధు నాయకులు పోచయ్య, మోహన్,గోవర్ధన్ రెడ్డి,విట్టల్ రెడ్డి గురుప్రసాద్,రవి ముదిరాజ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ తోపాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యను పరిష్కరించాలి

## జలమండలి జీఎంను కలిసిన కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్



**ఉప్పల్,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని కేవల్ రెడ్డినగర్,హెచ్ సిఎల్ కాలనీ,భవానినగర్ కాలనీ,అన్నపూర్ణకాలనీ ఈస్ట్ ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి సమస్యపై కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ సోమవారం హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ బి ఉప్పల్ కార్యాలయంలో జలమండలి జనరల్ మేనేజర్ పి.సంతోష్ కుమార్,ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఆయా ప్రాంతాలలో లోప్రెజర్ కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులు, అలాగే సమీప రసాయన పరిశ్రమల కారణంగా గ్రౌండ్ బోర్ నీటి కాలుష్యంపై ప్రజలు ఇబ్బంది పడుతున్న వైనాన్ని నెమలి అనిల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని కోరుతూ అధికారులకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నెమలి అనిల్ మాట్లాడుతూ...ప్రజల ఆరోగ్యం మౌలిక వసతులే తమ ప్రథమ ప్రాధాన్యమని, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం వచ్చే వరకు కాంగ్రెస్ పార్టీ తరఫున నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ జలమండలి ఏఈ. సిరాజుద్దీన్,మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ తాండ్ర శ్రీకాంత్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మక్తాల బాల్రాజ్ గౌడ్,జాయింట్ సెక్రటరీ వుండం శ్రీనివాస్,దాసరి సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌ల రద్దుకు ఈనెల 12 తేదీన తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలి





**బెల్లంపల్లి,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శాంతిఖని గనిలో గేట్ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను కాలరాసేవిగా ఉన్నాయని విమర్శించారు.పాత కార్మిక చట్టాలను రద్దు చేసి తీసుకువచ్చిన ఈలేబర్ కోడ్‌లు అసంఘటిత కార్మికులను కట్టుబానిసలుగా మార్చేలా ఉన్నాయని పేర్కొన్నారు.ఈ లేబర్ కోడ్‌లను ఇప్పటికే కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తిరస్కరించాయని గుర్తు చేస్తూ,వాటిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఫిబ్రవరి12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం మొత్తం పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని ఐక్యవేదిక పిలుపునిచ్చింది.ఈ కార్యక్రమంలో టి.మణిరామ్ సింగ్,ఎం.డి.చాంద్ పాషా,అంబాల మహేందర్,ఎన్.రాజన్న,ఎం.పోచ మల్లు,గోగర్ల శంకర్,బొల్లు మల్లయ్య,ఎన్నం శంకర్,దుగ్గుట లింగయ్య,రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంత్ రవిదాస్ 649వ జయంతి వేడుకలు







**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ పరిధిలోని సంజయ్ నగర్ ప్రాంతంలో శ్రీసూర్యవంశీ సంత్ రవిదాస్ మోచీ సమాజ్ సేవాసంఘ్ ఆధ్వర్యంలో సంత్ రవిదాస్ 649వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య,అతిదులుగా మిత్ర అసోసియేట్ ఛైర్మెన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ప్రముఖ సంఘ సేవకులు,ఉమ్మడి రాష్ట్ర ఎస్సిసేల్ మాజీ చైర్మన్ ఆయిందాల కృష్ణ,యువ నేత మిత్ర అభిషేక్,కూల్సుమ్ పురా పోలీస్ ఇన్స్పెక్టర్ రాములు పాల్గొని పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగా నిర్వాహకులు అతిధులను శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ...కులతత్వానికి వ్యతిరేకంగా చేసిన కృషి కారణంగా ఆయన ఆధ్యాత్మిక వ్యక్తిగా మరియు సామాజిక సంస్కర్తగా కూడా ప్రసిద్ధి చెందారని అన్నారు.ద్వేషం,హింస రెచ్చగొడుతున్న నేటి సమాజంలో ఆయన బోధనలు దేశవ్యాప్తంగా వ్యాప్తి చెందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ్ చైర్మన్ మహేష్కర్ కాంతీలాల్ చౌదరి నిర్వహకులు మనోహర్ పూర్వే,కార్యదర్శి ఉమేష్ మహేష్కర్ ఉపాధ్యక్షులు వినోద్ సహకార్యదర్శి ముఖేష్ కోశాధికారి గణేష్ దేవికర్ ముఖేష్ మావురే మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం





**ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి**

**ఉప్పల్,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** సీఎంఆర్ఎఫ్ పేద,మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు.ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రామ్ కుమార్ రూ.60 వేలు సుజాత రూ.60 వేలు, సురేందర్ రావు రూ.60 వేలు,బండారి బిక్షపతి రూ.60 వేలు,లీనో రూ.60 వేలు,మారతమ్మ రూ.26 వేలు,రామగిరి తిరుమల రూ.28వేలు చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ రఫిక్,నాచారం డివిజన్ అధ్యక్షుడు బండారి శ్రీకాంత్ గౌడ్,కృష్ణా రెడ్డి ఈగ అంజయ్య ముదిరాజ్,కొంపల్లి బాలరాజ్ ఆకిటి ఆగంరెడ్డి, వల్లపు శ్రీకాంత్ యాదవ్,ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు అరుణ్ పటేల్, లూకాస్ మహేంద్ర ముదిరాజ్,సాగ శ్రీధర్ నవీన్ యాదవ్ గోవింద్ కుమార్ సుధాకర్ డేవిడ్ బుల్లెట్ అశోక్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఉప్పల్ శ్రీసరస్వతి సిసి మందిర్ పాఠశాలలో మాతృ సమ్మేళనం..

**సప్త శక్తి సంఘం కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**




**ఉప్పల్,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** ఉప్పల్ శ్రీసరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో మాతృ సమ్మేళనం సప్త శక్తి సంగం కార్యక్రమంలో రజిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వల గావించారు.గుజ్జుల చంద్రకళ అధ్యక్షత వహించారు.కుటుంబ ప్రబోధన మరియు పర్యావరణం సంబంధించి భారతీయ దృష్టి అనే అంశంపై ప్రస్తావించడం జరిగింది. విశ్వ మాంగళ్య సంస్థ సభ్యులు వరుని నారి శక్తి అంశంపై క్లుప్తంగా వివరించారు.ముఖ్యఅతిథి ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...భారతదేశ మహిళల యొక్కపాత్ర ఆమోఘం అన్ని రంగాలలో ధైర్యంతో ప్రతి అంశంలో ముందుకు దూసుకెళ్తూ ఉన్నారని అన్నారు.మంజుల మాతాజీ విశిష్ట మహిళ విజయలక్ష్మికి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో గోనె నీరజ,సరూపమ్మ ఉమా మందుముల అంజి రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి,అంకన్నగారి రమాదేవి మొసంగి ఉమాదేవి శ్యామీర్ పేట సుశీలమ్మ పంగ రమ్య ధనమ్మలతో మొత్తం 150 మహిళలు పాల్గొన్నారు.

## అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుదాం..

**నర్సాపూర్ 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బిజెపి పార్టీ బుచ్చేష్ యాదవ్**



**నర్సాపూర్,ఫిబ్రవరి 02(సూర్యరేఖ)** మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ గా భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి వనముల బుచ్చేష్ యాదవ్,ను గెలిపించండి.స్థానికంగా నిరంతరం ప్రజల వెంటే ఉంటూ ప్రజాసేవయే లక్ష్యంగా,నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధిని అభివృద్ధి పరిచయానికి మీ ముందుకు వస్తున్న,ఆశీర్వదించి ఆదరించి గెలిపించండని వెల్దుర్తి మండల భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ గౌడ్,నర్సాపూర్ 13వ వార్డ్ ఓటర్లను కోరారు.బిజెపి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి,నర్సాపూర్ పట్టణ కేంద్రంలో బిజెపిని బలోపేతానికి కృషి చేయడంలో ముందు ఉంటాడని చెప్పుకోవచ్చు..కేంద్రంలో పాలన బిజెపి పార్టీ అభివృద్ధికి ఒక సూచిక అని అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలంటే బిజెపి పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## పోచమ్మ ఆలయానికి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం..





**మందమర్రి,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** మండలంలోని వెంకటాపూర్ గ్రామ పోచమ్మ ఆలయానికి రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ సెగ్గం వెంకటేష్ సోమవారం ప్రారంభించారు. ఆలయానికి వెళ్లేందుకు భక్తులు రైతులు పడుతున్న ఇబ్బందులను గమనించిన ఆయన గ్రామంలోని పోచమ్మ ఆలయంలో గ్రామస్థులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి రోడ్డు నిర్మాణం పనులను ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దశాబ్దాల తరబడి గ్రామంలోని పోచమ్మ ఆలయానికి రోడ్డు సౌకర్యం లేకపోవడం మూలంగా భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఆలయం మీదుగానే వ్యవసాయ పనులు కోసం రైతులు పొలాలకు వెళ్ళాల్సి ఉండటంతో వర్షాకాలంలో బురదలో ఇబ్బందులు పడుతూ వ్యవసాయ పనులు చేయాల్సి వస్తుందని,బురద మూలంగా ఎరువులు పురుగు మందులు తీసుకెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు నడుమ వ్యవసాయ పనులు చేయాల్సిన దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ రైతుల,భక్తుల ఇబ్బందులు తీరుస్తానని,ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి రోడ్డు పనులు చేపట్టడం జరిగిందన్నారు.గ్రామస్తుల ఇబ్బందులు తీర్చి గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా దశాబ్దాలుగా ఎదురు చూసిన రోడ్డు పనులు ప్రారంభం కావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుద్దుల రాజేశ్వరి - నరేందర్, వార్డ్ సభ్యులు దుర్గం వెంకటేష్ వేల్పుల మహేశ్వరి-సాగర్,మాసు సంతోష్,కాసిపేట అశోక్,గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆశాజ్యోతి..రూ.2.2 కోట్ల బహుమతులు

**శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారి ఆధ్వర్యంలో మండల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం..**




**శివ్వంపేట,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థినీ, విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ తమవంతు చేయూత అందించనున్నట్లు సుచిత్ర,తూప్రాన్ బ్రాంచ్ మేనేజర్ రవి తెలిపారు. విద్యాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ఆదేశాల మేరకు శివ్వంపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,చిన్న గొట్టుముక్కల గోమారం,దొంతి పెద్ద గొట్టిముకుల కొంతాన్ పల్లి,పాంబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉద్యోగి రాజీపేట శ్రీకాంత్, బిసుకుంద నర్సిం,లు ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ రవి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు తమ సంస్థ ద్వారా మొత్తం రూ.2.2 కోట్ల నగదు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.5 లక్షలు,రెండో స్థానాన్ని సాధించిన విద్యార్థికి రూ.3లక్షలు నగదు బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు.అలాగే ప్రతి జిల్లా టాపర్‌కు రూ.2 లక్షలు,రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల టాపర్లకు ఒక్కొక్కరికి రూ.లక్ష,ప్రతి మండలంలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.10,000 నగదు బహుమతి అందజేయనున్నట్లు వివరించారు. “చదవండివిజేతలుగా నిలవండి”అనే నినాదంతో తెలంగాణ అంతటా విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు.ప్రతి విద్యార్థి పదవ తరగతి పరీక్షలను లక్ష్యంగా పెట్టుకొని కష్టపడి చదివి తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. అనంతరం ఎంఈఓ బుచ్చానాయక్ మాట్లాడుతూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు లక్ష్యసాధనకు ప్రేరణనిస్తాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఏ మాత్రం తక్కువ కాదని,కష్టపడి చదివితే రాష్ట్ర,జిల్లా స్థాయిలోనే కాక జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ చూపగలరని చెప్పారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి సంస్థలు ముందుకు వచ్చి విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి చదువును మధ్యలో ఆపకుండా ఉన్నత విద్యను కొనసాగించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ బుచ్చానాయక్ శివ్వంపేట ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం దొంతి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఉద్యోగి రాజీపేట శ్రీకాంత్,బిసుకుంద నర్సింలు,తో పాటు వివిధ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల అనర్థాలపై విద్యార్థులకు అవగాహన

**శివ్వంపేట జెడ్పీ హైస్కూల్‌లో ప్రతిజ్ఞ కార్యక్రమం...**

**శివ్వంపేట,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు శివ్వంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం మాట్లాడుతూ. మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకరమైన అలవాటుగా మారుతుందని హెచ్చరించారు. ఒకసారి మత్తు పదార్థాలకు అలవాటుపడితే చదువు ఆరోగ్యం కుటుంబ సంబంధాలు అన్నీ దెబ్బతింటాయని తెలిపారు.విద్యార్థులు తమ విలువైన విద్యార్థి జీవితాన్ని చెడు అలవాట్లకు బలి కాకుండా జాగ్రత్తగా మలుచుకోవాలని సూచించారు.అలాగే మాదకద్రవ్యాల వల్ల శారీరకంగా మాత్రమే కాకుండా మానసికంగా కూడా తీవ్రమైన సమస్యలు ఎదురవుతాయని చెప్పారు.చిన్న వయసులోనే సరైన మార్గదర్శకత్వం ఉంటే యువతను తప్పుదారికి వెళ్లకుండా నిలువరించవచ్చని అన్నారు మంచి స్నేహితుల్ని ఎంచుకోవడం, తల్లిదండ్రులుఉపాధ్యాయుల సూచనలను పాటించడం ద్వారా చెడు అలవాట్లకు దూరంగా ఉండవచ్చని వివరించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులతో మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉంటామని మత్తు పదార్థాల వినియోగాన్ని ప్రోత్సహించమని ఇతరులను కూడా అటువైపు వెళ్లకుండా అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ ప్రతిజ్ఞ కార్యక్రమం విద్యార్థుల్లో చైతన్యాన్ని కలిగించేలా సాగింది.ఈ కార్యక్రమంలో




ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది పాల్గొని విద్యార్థులకు అవసరమైన మార్గనిర్దేశం చేశారు. మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకమని,ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఘనంగా వార్షిక అవార్డుల ప్రధానోత్సవం







**ఉప్పల్,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో సోమవారం అవార్డుల ప్రదానోత్సవం-2026 కార్యక్రమం పాఠశాల ప్రతినిధి రెవరెండ్ బ్రదర్ అరుణ్ ప్రకాష్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెవరెండ్ బ్రదర్ జోసెఫ్ పసల ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత పునరుత్పాదక శక్తి సంఘం న్యూఢిల్లీకి చెందిన గౌరవ డైరెక్టర్ జనరల్ శాఖ విశ్రాంత ఐ.ఏ.ఎస్ అధికారి అజయ్ మిశ్రా,గౌరవ అతిథిగా ఫిజీషియన్&డయాబెటాలజిస్ట్, కాంటినెంటల్ హాస్పిటల్స్,హైదరాబాద్ కి చెందిన డాక్టర్ ఆశిష్ చౌహాన్,ప్రత్యేక ఆహ్వానితులుగా హైదరాబాద్ కింగ్స్ స్టన్ హాస్పిటల్ యజమాని డాక్టర్ ఫైసల్ పాఠశాల బాలుర విభాగ క్యాబినెట్ మాస్టర్ కెవిన్ బినోయ్ పప్పాచన్,తల్లిదండ్రులు,బినోయ్ పప్పాచన్,గ్లేస్ బినోయ్,బాలికల విభాగ క్యాబినెట్ కుమారి అద్వితీయ తల్లిదండ్రులు ఎం.అరుణ మేరీ థెరిసా విచ్చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెవరెండ్ బ్రదర్ జోసెఫ్ పసల ముఖ్యఅతిథికి గౌరవ అతిథి,ప్రత్యేక ఆహ్వానితులు పాఠశాల బాలుర, బాలికల క్యాబినెట్ విద్యార్థుల తల్లిదండ్రులకు స్వాగతం పలికారు. స్వాగతోపన్యాసంలో విద్య అనేది వ్యక్తి జీవితాన్ని తీర్చిదిద్దే మహత్తర సాధనమనీ,విద్యతో పాటు ప్రతిభ,క్రమశిక్షణ,కృషి, నైతిక విలువలు కలిసి నప్పుడే విద్యార్థి సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందనీ, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడమే ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమనీ తెలియజేశారు. ముఖ్య అతిథి గౌరవఅతిథి ప్రత్యేక ఆహ్వానితులు కెవిన్, అద్వితీయల తల్లిదండ్రులు - సి.బి.ఎస్.ఈ.- వార్షిక పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వివిధ శాఖలలో, విభాగాలలో ఉత్తమ విద్యార్థులుగా ఎంపికైన పదవ తరగతి విద్యార్థులకు,సర్వతోముఖాభివృద్ధి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు,జనరల్ ప్రొఫెషియన్సీ విభాగానికి అకడమిక్ ఎక్సలెన్స్ విభాగానికి ఎంపికైన విద్యార్థులకు,100 శాతం పాఠశాలకు హాజరైన ఉపాధ్యాయులకు విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ముఖ్యఅతిథి, గౌరవ అతిథిలు తమ ఉపన్యాసంలో విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. విద్య క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలు సామాజిక సేవ వంటి విభిన్న రంగాల్లో ప్రతిభ కనబరచాలని ఉద్ఘాటించారు.ఈ అవార్డులు విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపి, భవిష్యత్తులో ఇంకా మెరుగైన ప్రతిభ కనబరచేందుకు ప్రేరణగా నిలుస్తాయనీ,ప్రతి విద్యార్థి అన్ని కళల్లో రాణించాలనీ ప్రోత్సహించారు. ప్రధానోపాధ్యాయులు రెవరెండ్ బ్రదర్ జోసెఫ్ పసల విచ్చేసిన పెద్దలను,బాలుర,బాలికల క్యాబినెట్ విద్యార్థుల తల్లిదండ్రులను శాలువా మెమెంటోలతో సత్కరించారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా అలరించాయి.చివరగా అన్ని విభాగాలలో ఆల్ రౌండర్ ఓవరాల్ ఛాంపియన్ షిప్ గెలుచుకున్న ఏరోనాట్స్ (బ్లూ హౌస్)విభాగానికి ట్రోఫీ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయబృందం, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ఎంపీడీవో ఆధ్వర్యంలో నూతన సర్పంచులకు సన్మానం..



**శివంపేట,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్ర ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన సర్పంచులకు సన్మాన కార్యక్రమాన్ని సోమవారం మండల ప్రజా పరిషత్ యందు ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ అధ్యక్షతన పరిచయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కమలాద్రి,గిరిజన బాలుర వసతి గృహం హెచ్ఎం యాదగిరి,ఎంఈఓ బుచ్చానాయక్, పంచాయతీ సెక్రటరీలు మరియు అంగనవాడి సూపర్వైజర్స్,ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరిన యువకులు..



**నిజాంపేట,ఫిబ్రవరి2(సూర్యరేఖ)** మండల కేంద్రంలో సోమవారం తీన్మార్ మల్లన్న స్థాపించిన తెలంగాణ రాజ్యధికార పార్టీ (టిఆర్పి)లోకి మండలంలోని యువత పెద్ద సంఖ్యలో చేరడం జరిగింది. బీసీ ఎస్సీ మైనారిటీల కొరకు తీన్మార్ మల్లన్న చేస్తున్న పోరాటంలో మేము కూడా కలసి పనిచేస్తాం అని తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు మొహమ్మద్ సాదక్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షుడు యాద గౌడ్,రాష్ట్ర కార్యదర్శి బస్వాపురం నగేష్,చేగుంటమండల అధ్యక్షుడు సిద్ధగౌడ్ గాండ్ల కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ క్రీడాకారులకు సన్మానం..



**నిజాంపేట,ఫిబ్రవరి2(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన కబడ్డీ క్రీడాకారులు మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు ఉత్తము ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో గెలుపొందిన సందర్భంగా గ్రామ సర్పంచ్ బొమ్మన మల్లేశం,పాలకవర్గ సభ్యులు కలిసి క్రీడాకారులను శాలువాతో సన్మానించారు.కబడ్డీ క్రీడా పోటీలలో మంచి ప్రదర్శన కనబరుస్తున్న గ్రామ క్రీడాయువకులను అభినందించారు.ఇలాగే మంచిగా క్రీడలు ఆడుతూ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఆకుల మహేందర్ కార్యదర్శి వెంకట నరసింహారెడ్డి,వార్డు సభ్యులు స్వామి భూపాల్ రజిని రమేష్, కరుణాకర్, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## నాచారం డివిజన్ పరిధిలో బిజెపి నాయకులపై బీఆర్ఎస్ కార్పొరేటర్ భర్త దౌర్జన్యం



**ఉప్పల్,ఫిబ్రవరి02(సూర్యరేఖ)**నాచారం డివిజన్ పరిధిలోని రైతుబజార్ లోని బోర్ మోటార్ గత 2నెలలుగా పనిచేయట్లేదని స్థానికులు ఫిర్యాదు చేశారు.మోటార్ ను బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ పరిశీలించారు.బోర్ మరమ్మత్తులు చేసే వారితో మాట్లాడటం జరిగింది.అనంతరం సోమవారం బోర్ మరమ్మత్తులు జరుగుతున్నాయని తెలుసుకుని అక్కడి రావడం జరిగింది.పనులు పరిశీలిస్తున్న గోపాల్ గౌడ్ దగ్గరకు వచ్చిన నాచారం కార్పొరేటర్ భర్త సాయిజెన్ శేఖర్ పరుష పదజాలం,అసభ్య పదాలతో దుర్భాషలాడుతూ ఒక రౌడీలా కొట్టడానికి పైకి రావడం జరిగింది.రక్తం కళ్ళ చూస్తా,రాజకీయం చేయాలంటే బయపడాలని సాయిజెన్ శేఖర్ బెదిరించారు.సాయిజెన్ శేఖర్ తీరును నిరసిస్తూ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక నాచారం పోలీస్ స్టేషన్లో పోతగాని గోపాల్ గౌడ్,స్థానిక బిజెపి నాయకులు మల్కా ప్రకాష్,రాజిరెడ్డి,యోగేశ్వర్ రెడ్డి,నవీన్ గౌడ్,దయగౌడ్,అభిషేక్,సాయిగౌడ్, శ్రీనివాస్ యాదవ్ కృష్ణగౌడ్ వెంకటేష్,నవీన్ చింటు,క్రాంతికుమార్,కళావతి లావణ్య,పార్వతి ఇతర నాయకులతో కలిసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

# యథేచ్ఛగా కలప అక్రమ రవాణా

**అక్రమ రవాణాకు అడ్డుకట్టేదీ.?**
**చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు..**
**జిల్లా అటవీశాఖ అధికారి స్పందన ఏది.?**
**డిఎఫ్ఓ దగ్గరే ఫైల్ ఆగిపోవడానికి కారణం ఏమీ.?**
**సంబంధిత బీట్,సెక్షన్ కారులపై చర్యలు ఏవి..**



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 2 (సూర్యరేఖ)** కలప అక్రమ రవాణాకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నది. మొకలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఓ వైపు ప్రచారాలు చేస్తున్న అధికారులు అక్రమంగా చెట్లను నరికి సొమ్ము చేసుకుంటున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు.మంచిర్యాల జిల్లా జన్నారం మండలం చింతగూడ,పైడిపల్లి బీట్ లో గత 15 రోజుల క్రితం చెట్లు నరికివేతకు గురయ్యాయి.జన్నారం అధికారులు అక్కడికి వెళ్లి పరిశీలించగా అక్కడ కొన్ని టేకు చెట్లు నరికివేతకు గురైనట్లు విచారణలో తేలింది. ఇప్పటివరకు చెట్ల నరికివేతకు సంబంధించిన వ్యక్తులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడమే కాకుండా సంబంధించిన బీట్ సెక్షన్ అధికారుల పై కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయమై జన్నారం రేంజ్ అధికారి సత్యనారాయణను వివరణ కోరగా సంబంధిత అధికారులకుపై చర్యల నిమిత్తం డీఎఫ్ఓకి నివేదిక పంపించినట్లు తెలిపారు.డిఎఫ్ దగ్గరికి వెళ్లిన చర్యలకు సంబంధించిన ఫైల్ ఇప్పటివరకు ఎఫ్డిపిటి దగ్గరికి చేరుకోలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.నరికివేతకు గురైనటువంటి కలపను అధికారులు ఎక్కడ భద్రపరిచారు.? సంబంధిత అధికారులపై ఏం చర్యలు తీసుకున్నారు.? కలప నరికివేతకు సంబంధించిన వ్యక్తులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు.? అధికారులపై చర్యల నిమిత్తం డి.ఎఫ్.ఓకు పంపించిన ఫైలు పై ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడానికి కారణం ఏమిటి అని పలువురిలో పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. కొన్ని ప్రాంతాలలో అడవులను రక్షించవలసిన అధికారులే బెస్ట్ క్యాంప్ సిబ్బంది కల్ప అక్రమ రవాణా దారులతో సత్సంబంధాలు ఏర్పరచుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. టేకు చెట్లు నరికివేతకు గురి అయిన తర్వాత బీట్,సెక్షన్అధికారులు అక్కడికి వెళ్లి నరికివేతకు గురైన చెట్టు వెదుళ్ళపై ఏదో ఒక నెంబర్ వేసుకొని తప్పించుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జన్నారం సంబంధిత రేంజ్ అధికారిని వివరణ కోరగా అది ఫారెస్ట్ భూమి కాదు,రెవెన్యూ భూమి అని సమాధానం ఇచ్చారు. మరి ఇప్పటివరకు రెవెన్యూ అధికారులు కూడా అక్కడికి వెళ్లి పరిశీలించిన దఖలాలు లేవు.అక్కడ నరికివేతకు గురైన 50 కలప దుంగలు ఏమైనాట్లు..దానిపై అటవీశాఖ అధికారుల విచారణ ఎంతవరకు సాగింది అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఎఫ్.డి.పి.టి స్పందించి చింతగూడ పైడిపల్లి బిట్ లో జరిగిన అక్రమ కలప గోండు కూడ పాతనర్సరీ దగ్గర ఇన్క్రోచ్మెంట్ గురైన టేకు చెట్లపై విచారణ జరిపి సంబంధించిన బీట్,సెక్షన్ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఉపాధి హామీ పనులను ప్రారంభించిన శివంపేట గ్రామ సర్పంచ్ రాజుపేట వెంకటేశ్వర్





**శివంపేట,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** శివంపేట మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్ ఉపాధి హామీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ. ఉపాధి హామీ పథకాన్ని ఉపాధి కూలీలందరూ ఉపయోగించుకొని కలిసికట్టుగా చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఉపాధి పనులకు సంబంధించిన ఎలాంటి సమస్య ఉన్న నన్ను సంప్రదించాలని ఈ ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఇసుగారి మల్లేష్,ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధికూలీలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బరపరచిన అభ్యర్థులను గెలిపించండి..

**మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు**



**మంచిర్యాల,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బరపరచిన అభ్యర్థులను గెలిపించాలని మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు కోరారు. మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో భాగంగా సోమవారం పట్టణంలోని 14వ డివిజన్ తూముల నరేష్,45వ డివిజన్ మెరుగు మహేశ్వరి,46వ డివిజన్ పెంట రజిత,లతో కలిసి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు ఇంటింటికి వెళ్ళి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థుల చేతి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారం నిర్వహించారు.

## తాండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిన ఘనత కాంగ్రెస్ దే..

**మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**



**నిజాంపేట,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** తాండలను గ్రామపంచాయతీలుగా తీర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే అని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండలం షౌకత్ పల్లి గ్రామంలో సోమవారం 20 లక్షల వ్యయంతో నూతన గ్రామపంచాయతీ భవనానికి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు భూమి పూజ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తాండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తాండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి ప్రతి గ్రామ పంచాయతీకి లక్షల రూపాయల సిసి రోడ్లు ఏర్పాటు చేయడం జరిగిందని,అలాగే కొత్త గ్రామ పంచాయతీలకు నూతన భవనాలను మంజూరు చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు.షౌకత్ పల్లి గ్రామాభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి,పిఆర్ శరత్ పవన్,సైట్ ఇంజనీర్ రవీందర్,గ్రామ సర్పంచ్ మడావత్ సునీత బాబు, ఉపసర్పంచ్ సూరా రాములు,మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు భాను ప్రకాష్ రెడ్డి,మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి,మండల అధ్యక్షుడువెల్దుర్తి వెంకటేష్ గౌడ్,మాజీ ఎంపీపీ సిద్ధరాములు సర్పంచు రామచందర్ నాయక్,ముత్యాల మధుసూదన్ రెడ్డి, లింగం గౌడ్,కార్యదర్శి శ్యామల,అంజిరెడ్డి,రమేష్, లింగస్వామి బన్నీ గ్రామ వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ పటవ పరీక్షలో ధన్వాడ బాలుర పాఠశాల విద్యార్థికి రెండో బహుమతి



**ధన్వాడ,ఫిబ్రవరి02 (సూర్యరేఖ)** తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో పదవతరగతి విద్యార్థులకు సోమవారం ప్రతిభా పాటవ పరీక్ష నిర్వహించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఈ పోటీల్లో ధన్వాడ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి జె.కార్తీక్ జిల్లా స్థాయి రెండవ బహుమతిని అందుకున్నారు.రెండో బహుమతి అందుకున్న విద్యార్థికి జిల్లా డీఈవో గోవిందరాజులు చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. అదేవిధంగా ధన్వాడ మండల స్థాయి పరీక్షలో ఆంగ్ల మాధ్యమంలో మొదటి బహుమతి చేతన్,తెలుగు మాధ్యమంలో ద్వితీయ బహుమతి జె.రాజేందర్ సాధించడం జరిగింది.జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధన్వాడ ప్రధానోపాధ్యాయులు ఎం.ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ...తమ పాఠశాల విద్యార్థులకు జిల్లా స్థాయి,మండల స్థాయి బహుమతులు రావడం పట్ల హర్శ్యం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర స్థాయిలో జరిగే ఈ పరీక్షలో కూడా గెలుపొందాలని కోరారు.ఈ పరీక్ష నిర్వహణలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా నర్సాపూర్ మండలం లింగాపూర్ లో గండ బేరుండ లక్ష్మీనరసింహస్వామి జాతర మహోత్సవం..





**నర్సాపూర్,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** నర్సాపూర్ మండలంలోని లింగాపూర్ లో స్వయంభుగా వెలిసిన అతి పురాతనమైన గండబేరుండ లక్ష్మీనరసింహస్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా నేడు స్వామివారికి పల్లకి సేవ, అగ్గి గుండాలు,బండ్ల ఊరేగింపు లింగాపూర్, అచ్చంపేట నారాయణపూర్,గొల్లపల్లి బ్రాహ్మణ పల్లి తదితర గ్రామాల నుండి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారికి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. లింగాపూర్ గ్రామ సర్పంచ్ రాజకాల శ్రీనివాస్ గుప్తా వార్డు సభ్యులు గ్రామ పెద్దలు నోముల హనుమంతుగుప్తా తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థులకు నిబంధనల ప్రకారం గుర్తులను కేటాయించాలి



**నారాయణపేట(ధన్వాడ)ఫిబ్రవరి02 (సూర్యరేఖ)** మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గుర్తులు కేటాయించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను తెలిపారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశపు మందిరంలో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు,బ్యాలెట్ పేపర్స్ ముద్రణపై రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. నామినేషన్ల విత్ డ్రా అనంతరం వివిధ రాజకీయ పార్టీల తరపున,స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచిన వారికి ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరించి ఆయా గుర్తులను కేటాయించాల్సి ఉంటుందన్నారు.వార్డుల వారీగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వివరాలతో కూడిన బ్యాలెట్ పేపర్ల ముద్రణ విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఫైనల్ ప్రూఫ్ రీడింగ్ అనంతరం రిటర్నింగ్ అధికారులు బ్యాలెట్ పేపర్స్ ముద్రణ చేయించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే వారందరికీ పోస్టల్ బ్యాలెట్స్ అవకాశం కల్పించడం జరుగుతుందని నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.రిటర్నింగ్ అధికారులందరూ హ్యాండ్ బుక్కును క్షుణ్ణంగా అధ్యయనం చేసి అందులోని నిబంధనల ప్రకారం ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వర్తించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాలుగు మున్సిపాలిటీల కమిషనర్లు గోల్కొండ నర్సయ్య శ్రీరాములు,నాగరాజ్,శ్రీకాంత్,ఎన్నికల నోడల్ అధికారులు,శిక్షకులు,తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి, బీఆర్ఎస్ అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ..



**బెల్లంపల్లి,ఫిబ్రవరి 02(సూర్యరేఖ)** మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ముప్పై నాలుగు వార్డులకు జరుగుతున్న ఎన్నికల్లో రెండు వార్డుల నుంచి బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఇద్దరు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం..ఆరో వార్డు నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భాస్కరి శ్రీలత,పంతొమ్మిదో వార్డు నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి నాషీన్ మహమ్మద్,తమ నామినేషన్లను నిర్ణీత గడువులో ఉపసంహరిం చుకున్నారు.నామినేషన్ల ఉపసంహరణల అనంతరం ఆయా వార్డుల్లో పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య తగ్గినట్లు అధికారులు పేర్కొన్నారు.ఎన్నికల నిర్వహణ కు సంబంధించి మిగిలిన ప్రక్రియలు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం కొనసాగుతున్నాయని మున్సిపల్ కమిషనర్ స్పష్టం చేశారు.

## పిల్లుట్ల సర్పంచికి ఎంపీడీవో సన్మానం..

**శివంపేట,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** శివంపేట మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచులకు ఘన సన్మానం నిర్వహించారు.ఇందులో భాగంగా పిల్లుట్ల గ్రామానికి చెందిన బుర్ర మురళిగౌడ్ కి సన్మానశీ నిర్వహించారు.ఈ సందర్భంగా పిల్లుట్ల గ్రామ సర్పంచ్ బుర్ర మురళిగౌడ్ మాట్లాడుతూ...గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతూ గ్రామంలో ప్రతి సమస్యను పార్టీలు అతీతంగా ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటానని,నన్ను నమ్మి గెలిపించిన ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి సేవ చేయడానికి ముందు ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.



# ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

సీఐటీయూ

**ధన్వాడ,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై ఈనెల 12జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రద చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బల్ రామ్ పిలుపునిచ్చారు.సోమవారం గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో ధన్వాడ గ్రామ పంచాయతీ ఆఫీసులో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు,కు ఫిబ్రవరి 12జరిగే దేశవ్యాప్త సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ...కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు పోరాడి సాధించుకున్న 28కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోర్టులను తీసుకురావడం జరిగిందని,ఈ కోడుల వల్ల కార్మికులు పోరాడి సాధించుకున్నటువంటి చట్టాలను పూర్తిగా కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు కూడా రద్దయిందని, యాజమాన్యాన్ని ప్రశ్నించే చట్టాన్ని కూడా తీసివేస్తున్నారని,సమాన పనికి సమాన వేతనం అడగకుండా పెట్టుబడిదారులకు అనుకూలంగా ఈ కోడ్లను తీసుకురావడం జరిగిందని విమర్శించారు. గతంలో కార్మికులు ఏడుగురు సభ్యులు ఉంటే రిజిస్ట్రేషన్ అయ్యేదని,ఇప్పుడు దాని రద్దుచేసి దాని స్థానంలో వందమంది ఉంటేనే సంఘం పెట్టుకునే రిజిస్టర్ వ్యవస్థను తీసుకొచ్చారని తెలిపారు.దీనివల్ల పేదలను దోసి పెద్దలకు పెట్టడానికి ప్రభుత్వం చూస్తుందని అన్నారు.ఎంతో మంది కార్మికులు ప్రాణత్యాగం చేసి తెచ్చుకున్నటువంటి పని గంటల



విధానాన్ని రద్దుచేసి 8 బదులుగా 10 గంటలను పనిచేయాలని తీసుకురావడం జరిగిందని అన్నారు. అందుకే ఈ కోడ్ల రద్దుకై దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్ యూనియన్ మండలం నాయకులు బాల కృష్ణ ఉదయ్ భాను లక్ష్మణ్ సద్దాం, బాలయ్య ఉషెన్ నర్సిములు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారుద

# ఘనంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ వేడుకలు

**మందమర్రి,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఉపాధి హామీ చట్టం ఏర్పడి21 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఎన్.రాజేశ్వర్ కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ..మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం యొక్క ఏకైక ఉద్దేశ్యం నిరుద్యోగులకు,సమాజంలోని వెనుకబడిన వర్గాలకు ఉపాధి అవకాశాలను కల్పించడం,పేదరికాన్ని నిర్మూలించి,ఉపాధి అవసరమైన వారికి "పని చేసే హక్కు"ను హామీ ఇచ్చే భారతీయ కార్మిక చట్టం అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించి ప్రతి కుటుంబానికి ఆర్థిక సంవత్సరంలో కనీసం 100 రోజుల వేతన ఉపాధిని శ్రామిక సభ్యులకు అందించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధి భద్రతను పెంచడం దీని లక్ష్యమని




అన్నారు.ఉపాధి హామీ పథకం ప్రారంభించడం జరిగిందన్నారు. పేదరికాన్ని తగ్గించి,జీవనోపాధిని పెంపొందించేందుకు ప్రభుత్వ ఈ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. అర్హులైన వారికి జాబ్ కార్డుల ద్వారా పని కల్పించి, వేతనాలు సమయానికి చెల్లించడం జరుగుతుందన్నారు.జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ సత్యనారాయణ,సీనియర్ అసిస్టెంట్ గిరిధర్ రావు,ఈజిఎస్ ఏపీవో నవీన్, ఆదిల్ పేట సర్పంచ్ నిండుగురి పున్నం,ఈసీ మధు, టిఏ లు రాజమల్లు,కుమార్,రఘు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రామ్ చందర్,కాంగ్రెస్ నాయకులు ఓడ్నాల కొమురయ్య,జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ గౌరవ అధ్యక్షులు ఈద లింగయ్య,ఫీల్డ్ అసిస్టెంట్లు లింగాల రాజేందర్ ఎస్.శంకరయ్య బాబురావు,పుస్తే రవికుమార్,సీఈవో సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# హప్పీ హోమ్స్ కాలనీ ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించాలి

వివిధ కాలనీల ప్రతినిధులు



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి02(సూర్యరేఖ)**పది కాలనీలకు ఉన్న ఏకైక రహదారిలో ఉన్న పుట్ పాత్ లను ఆక్రమించి దుకాణాలు,హోటళ్లు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతు సోమవారం హప్పీ హోమ్స్ కాలనీ,గోల్డెన్ హైట్స్ కాలనీ జన చైతన్య ఫేజ్ 1,2,3,గ్రాండ్ మీడోస్,ఏజీ కాలనీ, పరమరెడ్డిహిల్స్ లకు చెందిన కాలనీ అసోసియేషన్ల ప్రతినిధులు నిరసనకు దిగారు.అనంతరం వారు రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, రాజేంద్రనగర్ పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయాకాలనీ అసోసియేషన్,ల అధ్యక్షులు డాక్టర్ జీఎస్ విజయభూషణం అమీనుద్దీన్ సుజాత్ పటేల్, ముజాహిద్ సికిందర్,ఫారూఖ్ హుస్సేనీ,క్యాప్టెన్ జాహేద్ స్టార్ మెడికల్ ముజాహిద్,లు మాట్లాడుతూ. వివిధ కాలనీలకు వెళ్లే ఏకైక రహదారి హప్పీహోమ్స్ కాలనీ రహదారి అని,ఆ రహదారిలో ఉన్న పుట్ పాత్,లపై దుకాణాలను ఏర్పాటు చేయడం వల్ల పుట్ పాత్,లు ఆక్రమణకు గురైనాయన్నారు.దుకాణాలకు వచ్చే వారు రోడ్లపై వాహనాలను పెడుతుండటంతో ట్రాఫిక్ జామ్ అయి తరచు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.పుట్ పాత్,లను సమీపంలో ఉన్న నివాసాల వారు అద్దెకు ఇచ్చుకుంటున్నారని వాపోయారు.ఈ విషయమై 2025అక్టోబరు15వ తేదీన రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి.సురేందర్ రెడ్డికి,టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్,ట్రాఫిక్ పోలీసులకు ఫిర్యాదు చేశామని, వారిని కాలనీకి పిలిపించి చూపించామని గుర్తు చేశారు.అయినా వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.సుమారు మూడు వేల ఇండ్లు ఉన్న ఈ ప్రాంతంలో పదివేల మంది జనాభకు ఈ దుకాణాల వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు.దీనిపై సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో కాలనీల ప్రజలతో కలసి రాస్తారోకోలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు.

# సీపీఐ పార్టీలో నాగమల్లయ్య గౌడ్ సేవలు మరువలేనివి

నాగమల్లయ్యగౌడ్ వర్ధంతిలో సీపీఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు,మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి




**రాజేంద్రనగర్,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** సిపిఐ రాజేంద్రనగర్ మండల మాజీ కార్యదర్శి జినుకుంట్ల నాగమల్లయ్యగౌడ్ సీపీఐ పార్టీలో ఎనలేని సేవలు అందించారని సీపీఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు,మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి,లు అన్నారు.సోమవారం నాగమల్లయ్యగౌడ్ ఏడవ వర్ధంతి సందర్భంగా సీపీఐ రాజేంద్రనగర్ ఏఆర్ దేవరాజ్ భవన్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వారు మాట్లాడుతూ...సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యాలయం ఏఆర్ దేవరాజ్ భవన్ నిర్మాణంలో నాగమల్లయ్య కీలక పాత్ర పోషించారని మండలంలో పార్టీ నిర్మాణం ప్రజాసంఘాల నిర్మాణంలో కీలకపాత్ర పోషించారని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంఏ రియాజ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు జే.ఆనంద్ గౌడ్,మండల సహాయ కార్యదర్శి జే.విజయ్,ఆనంద్ గౌడ్,మండల కార్యాలయం కార్యదర్శి జి.సత్యం మండల కౌన్సిల్ సభ్యులు జె సదానంద గౌడ్ రామచంద్రయ్య కృష్ణవాణి నాగార్జున పుష్ప శాంతమ్మ సుజాత ఊర్మిళ బుజ్జి సిద్దిక్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చందిగ్రామ సర్పంచ్ కి ఎంపిడివో సన్మానం..




**శివంపేట,ఫిబ్రవరి02 (సూర్యరేఖ)** శివంపేట మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచులకు ఘన సన్మానం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామానికి చెందిన గైనిభైటి ప్రవీణ్ గౌడ్ కి సన్మానశీ నిర్వహించారు. ఈ సందర్భంగా చంది గ్రామ సర్పంచ్ ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ...గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతూ గ్రామంలో ప్రతి సమస్యను పార్టీలు అతీతంగా ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటానని,నన్ను నమ్మి గెలిపించిన ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి సేవ చేయడానికి ముందు ఉంటానని ఆయన తెలిపారు.

## ఉద్యాన వర్సిటీ ఉద్యోగులకు సదుపాయాలు కల్పించడం హర్షణీయం..

నాన్ టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షులు పోతురాజు యాదయ్య



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి02(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ లోని శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగస్థులకు మెడికల్ రీయింబర్స్ మెంట్,టైమ్ స్కేల్ వర్కర్స్ కు కంపెన్సేషన్ గ్రాట్యుటీ రూ.3లక్షల ప్రొసీడింగ్స్ ఇవ్వడం హర్షణీయమని నాన్ టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షులు పోతురాజు యాదయ్య అన్నారు.సోమవారం నాన్ టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షులు పోతురాజు యాదయ్య అధ్యక్షతన,టైమ్ స్కేల్ వర్కర్స్ అందరూ రాజేంద్రనగర్ క్యాంప్ ఆఫీస్ లో ఉపకుల పతి డాక్టర్ దండ రాజిరెడ్డిని పుష్పగుచ్ఛలతో,శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ భగవాన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ రీసెర్చ్ స్టేషన్లు అశ్వారావుపేట నుంచి రామారావు రమణ,శ్రీనివాస్ సంగారెడ్డి నుంచి రత్నయ్య జబ్బార్,కిషన్,కొండా మల్లేపల్లి నుంచి శ్రీనివాసులు వెంకటేష్ మల్యాల నుండి అమీర్ వెంకన్న నాన్ టీచింగ్ అసోసియేషన్ ముఖ్య కార్యదర్శి ఏ.చెంచు రామయ్య క్యాబినెట్ సభ్యులు రజినీ కాంత్ రాజేశ్వరి వెంకటేష్ దీపారాణి,వంశీ కృష్ణ గౌడ్,రత్న కాంత్,అనిల్ రెడ్డి,వెంకటస్వామి ముకేష్ శ్రీకాంత్ బెంజమిన్ విజయ్ కుమార్,హరి కృష్ణ,పెరిరెడ్డి,చంటి,ఉదయ్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## చిరు బాల్యాన్ని చిదిమివేయకండి..

ఒకసారి తల్లిదండ్రులు ఆలోచించండి..



**శివంపేట,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** శివంపేట మండల కేంద్రంలో ఎక్కడ చూసినా మైనర్ అబ్బాయిలు వాహనాన్ని నడుపుతూ కనిపిస్తున్నారు. ప్రభుత్వం ఎన్ని నిబంధనలు చెప్పిన వాటికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఇంతకుముందు పలు సందర్భాలలో మైనర్ అబ్బాయిలకు వాహనాలు ఢీకొని గాయలైన సందర్భాల్లో చాలా ఉన్నాయి.కావున సంబంధిత అధికారులు పర్యవేక్షించగలరని ఈ సందర్భంగా గ్రామ ప్రజలు విన్నవించుకుంటున్నారు.

## విద్యార్థి దశలో పోటీలతో నూతన నైపుణ్యాలు..

సాంఘిక శాస్త్ర ఫోరం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఈ.మహిపాల్ రెడ్డి






**రాజేంద్రనగర్,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** విద్యార్థి దశలో పోటీల వల్ల అనేక నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చని సాంఘిక శాస్త్ర ఫోరం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఈ.మహిపాల్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలో జరిగిన సాంఘిక శాస్త్ర ప్రతిభాపాటవ పరీక్షను సాహెబ్ నగర్ జెడ్పీహెచ్ఎస్ నక్క బాలమ్మ,నక్క వెంకటేష్ యాదవ్,లు స్కూల్లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల జెడ్పీహెచ్ఎస్,మైలార్ దేవ్ పల్లి విద్యార్థి ఎం.నవ్య ప్రతిభని చాటి 90 మార్కులతో ఇంగ్లీష్ మీడియంలో జిల్లా టాపర్ గా నిలిచింది.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఏ.జంగయ్య,కోశాధికారి జి.పరమేశ్,ఏఎంవో జయచంద్రారెడ్డి,ప్రముఖ సంఘ సేవకుడు నక్క శ్రీనివాస్ యాదవ్,అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ అభ్యర్థులకు బి-ఫాంల పంపిణీ..



**రామక్రిష్ణాపూర్,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో కౌన్సిలర్ లుగా జనసేన పార్టీ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులకు జనసేన ఉమ్మడి ఆదిలాబాద్ కో-ఆర్డినేటర్,జిల్లా మాజీ అధ్యక్షుడు తన్నీరు మధుకర్ ఆద్వర్యంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ కో-ఆర్డినేటర్ ఆవుల సాగర్ అభ్యర్థులకు బిఫాం,లు అందజేశారు. క్యాతనపల్లిలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 10వ వార్డులో పోటీ చేస్తున్న అర్చనపెల్లి చరణ్,11వ వార్డు నుండి గడిగొప్పుల సుమలత,12వ వార్డు నుండి పిట్టల కళావతి,22వ వార్డు పోటీ చేస్తున్న గడీల కల్పనలకు బిఫాం,లను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిజాయితీగా పనిచేసే జనసేన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు మాయ రమేష్,పిట్టల సుధాకర్,లు పాల్గొన్నారు.

## కల్లూరు మున్సిపాలిటీ సెకండరీ ఎలక్షన్ల భాగంగా పోలింగ్ స్టాఫ్ (పిఓ)ల శిక్షణ కార్యక్రమం



**కల్లూరు,ఫిబ్రవరి02(సూర్య రేఖ):-** కల్లూరు మున్సిపాలిటీ సెకండరీ ఎలక్షన్లలో భాగంగా పోలింగ్ స్టాఫ్(పిఓ)ల శిక్షణ కార్యక్రమం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలింగ్ ఆఫీసర్లు (పీఓలు),ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ పాల్గొని,ఎన్నికల ప్రక్రియలో జాగ్రత్తలు బాధ్యతలు సూచనలు సలహాలు అందించారు.ఎన్నికల సమయంలో పోలింగ్ బూత్‌ల వద్ద జరిగే పనులు,ఓటర్లకు సహాయం,రికార్డుల ఖచ్చితత్వం వంటి అంశాలపై సబ్ కలెక్టర్ వివరంగా చర్చించారు.మాస్టర్ ట్రైనీ (టిఓటి)ల ద్వారా 41 మంది పి ఓ లకు శిక్షణ అందిచడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.రామదుర్గారెడ్డి ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్ చలపతిరావు,ఎమ్మార్వో సాంబశివుడు,మాస్టర్ ట్రైనీస్ మురళి మోహన్,చెన్నకేశవ రెడ్డి,సత్యం,ఎన్నికల స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

## 'సమన్వయమే' విజయ మంత్రం..

షబ్బీర్ అలీ



**కామారెడ్డి,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు చేతులమీదుగా అభ్యర్థులకు బీ-ఫామ్‌లు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. కామారెడ్డి జిల్లాలో అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని ఆయన అన్నారు. సమన్వయమే మాకు శ్రీరామరక్ష అని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ఆయన తెలిపారు.భివృద్ధిని చూసి పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కామారెడ్డి జిల్లా అభ్యర్థులకు బీ-ఫామ్‌ల పంపిణీ కార్యక్రమం సోమవారం అత్యంత ఉత్సాహంగా జరిగింది.

**సమన్వయంతోనే గెలుపు సాధ్యం..**

కామారెడ్డి నియోజకవర్గంలో పార్టీ కేడర్ మధ్య పూర్తి సమన్వయం ఉందని,వర్గ పోరుకు తావులేకుండా అందరూ ఏకతాటిపైకి రావడం శుభపరిణామమని నేతలు పేర్కొన్నారు.ఈ మున్సిపల్ ఎన్నికల్లో 'సమన్వయమే మంత్రం'గా ముందుకు సాగి అన్ని వార్డుల్లో జయకేతనం ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.మహేష్ కుమార్ గౌడ్,షబ్బీర్ అలీ,జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షట్కర్,మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మహమ్మద్ అజారుద్దీన్,డీసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కి మున్సిపల్ ఎన్నికల అభ్యర్థుల బీ-ఫామ్‌లు అందజేశారు.జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలను క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు.కార్యకర్తలు, నాయకులు విభేదాలు పక్కన పెట్టి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు శ్రమించాలని,రెబల్ అభ్యర్థులు లేకుండా చూసుకొని ముందుకు వెళ్లాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డితో పాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొని జయప్రదం చేయండి

సిఐటియు జిల్లా కోశాధికారి నర్సమ్మ



**కొల్చారం,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** ఈనెల ఫిబ్రవరి 12న తేదీన దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొనీ జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి కే నర్సమ్మ అన్నారు.సోమవారం కొల్చారం మండలంలో గ్రామ పంచాయతీ కార్మికులు మండల ఎంపిడిఓ రఫీకున్నీసకి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...కార్మికులు పోరాడి సాధించుకున్న 29రకాల కార్మిక చట్టాలను కేంద్ర బీజేపీ ప్రభుత్వం రద్దు చేసి 4లేబర్ కోడులను అమల్లోకి తీసుకువచ్చిందన్నారు.కార్మికులు తమ హక్కులు సాధించుకోవడానికి ఈ చట్టాలు కనీస వేతనం పిఎఫ్ ఈఎస్ఐ,ఇతర హక్కులు సాధించుకొని కార్మికులు తమ హక్కులను సాధించుకుంటున్నారు ఇప్పుడు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ యజమానులకు అనుకూలంగా చట్టాలను రద్దు చేసి,వాటి స్థానంలో లేబర్ కోడులను అమల్లోకి తీసుకువచ్చి కార్మికులకు తీవ్ర నష్టం చేస్తుందన్నారు.గ్రామ పంచాయతీ కార్మికులకు గత 3,4 నెలలుగా జీతాలు చెల్లించడం లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 2వ పిఆర్సి లో గ్రామ పంచాయతీ కార్మికులకు అమలు చేయాలని జీవో నెంబర్ 51ను రద్దు చేయాలని ఆన్ లైన్ లో పేర్లు నమోదు కాని గ్రామ పంచాయతీ కార్మికుల పేర్లను ఆన్ లైన్ చేయాలని,గ్రామ పంచాయతీ కార్మికులకు అందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని యూనిఫామ్ సబ్బులు, నూనెలు,బెల్లం గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. వీటి తో పాటు కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని,పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న సమ్మె జరుగుతుందని అన్నారు.మండలంలో ఉన్న కార్మికులు అందరూ తప్పకుండా పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మల్లేశం, లక్ష్మణ్ నాగరాజు ప్రభాకర్,శేకర్ తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ సమస్యల పరిష్కారానికి చొరవ





ప్రాధాన్యత పనులకు ప్రత్యేక చర్యలు..

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** బస్తీల సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా పని చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని అత్తాపూర్ సర్కిల్ కాటేదాన్ డివిజన్ లోని ఉడంగడ్డ,పల్లె చెరువు బస్తీలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ విస్తృతంగా పర్యటించారు.బస్తీలలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు అస్తవ్యస్తంగా ఉన్న అంతర్గత రహదారులు డ్రైనేజీ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ లైన్లను పునరుద్ధరించడం,నిరంతర తాగునీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందుల పరిశీలన,కొత్తగా సీసీ రోడ్ల నిర్మాణం,నిరంతరం వెలిగేలా వీధి దీపాల ఏర్పాటు,బస్తీలోని స్మశానవాటికలో అవసరమైన కనీస సౌకర్యాల కల్పన గురించి చొరవ చూపుతానన్నారు.ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా పని చేస్తున్నట్లు వివరించారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటి పరిష్కారంపైదృష్టి సారించడం జరుగుతుందన్నారు.బస్తీలో గుర్తించిన సమస్యలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే ప్రణాళికలు సిద్ధం చేసి పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనుల నాణ్యతలో రాజీ పడకూడదని ఆయన స్పష్టం చేశారు.అధికారుల సమన్వయంతో బస్తీ అభివృద్ధికి నిధులు కేటాయించి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ



కమిషనర్ సమ్మయ్య ఇతర విభాగాల ఉన్నతాధికారులు స్థానిక నాయకులు కార్యకర్తలు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# టీజీఐసీసీసీ టవర్స్లో డైరెక్టర్ వి.బి.కమలాసన్ రెడ్డి చేతుల ఆర్.ఓ.ప్లాంట్ ప్రారంభం




**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి2(సూర్యరేఖ)** తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ టవర్ బి,15వ అంతస్తులో ఏర్పాటు చేసిన నూతన ఆర్.ఓ.వాటర్ ప్లాంట్ను సోమవారం టీజీఐసీసీసీ డైరెక్టర్ శ్రీ వి.బి.కమలాసన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అధికారులు సిబ్బంది సమక్షంలో రిబ్బన్ కట్ చేసి ఈ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ...తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ టవర్ బి,15వ అంతస్తు కార్యాలయంలో పని చేసే సిబ్బంది సంక్షేమానికి తాము పెద్దపీట వేస్తున్నామని తెలిపారు.టవర్ బిలో పనిచేస్తున్న తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో టీజీఐసీసీసీకి చెందిన సుమారు 900 మంది సిబ్బందికి ఈ ప్లాంట్ ద్వారా స్వచ్ఛమైన మరియు సురక్షితమైన తాగునీరు అందుతుందని ఆయన పేర్కొన్నారు.కార్యాలయ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో భాగంగా,సిబ్బంది ఆరోగ్యం మరియు క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ అత్యాధునిక నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా సిబ్బందికి మరిన్ని మెరుగైన వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీజీఐసీసీసీ ఎస్పీ(అడ్మిన్)పూజా ఇంజారపు కమాండెంట్ వి.వి.రమణారెడ్డి అడిషనల్ ఎస్పీ కోట్ల వెంకట్ రెడ్డి,డీఎస్పీలు ఎం.నర్సింగ్ రావు ఎం.రాజ గంగారాం హరీష్ కౌశిక్ ఎం.సత్య నారాయణ డి.విజయ్ భాస్కర్ రెడ్డితో పాటు టీజీఐసీసీసీలో పనిచేస్తున్న పలువురు ఇన్స్పెక్టర్లు సబ్- ఇన్స్పెక్టర్లు,తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## రాయికల్ మున్సిపాలిటీ 6 వార్డుల్లో జనసేన అభ్యర్థులకు బి ఫాములు అందజేత

## జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ బెక్కం జనార్ధన్

**జగిత్యాల,ఫిబ్రవరి02(సూర్య రేఖ):-** జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపాలిటీల ఆరు వార్డుల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుందని పవన్ కల్యాణ్ సిద్ధాంతాలకు అనుగుణంగా అభ్యర్థులకు బిఫామ్‌లు అందజేస్తున్నామని జనసేన పార్టీ జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ బెక్కం జనార్ధన్ అన్నారు. రాయికల్ మున్సిపల్ మూడో వార్డు నుండి చౌహాన్ శ్రీనివాస్,ఐదో వార్డు నుండి కాశవేణి హేమలత,ఎనిమిదో వార్డు నుండి మ్యాకల జనార్ధన్,11వ వార్డు నుండి పాలెపు బాలరాజు,12వ వార్డు నుండి ఆడెపు అర్జున్ జనసేన తరఫున పోటీ చేయనున్నారు.జనసేన పార్టీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ బెక్కం



జనార్ధన్ అభ్యర్థులకు బి-ఫాములు అందజేశారు.ఈ సందర్భంగా గతంలో నిర్వహించిన పాదయాత్రను వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రాయికల్ జగిత్యాల కోఆర్డినేటర్ బొల్లి రాము,గట్ల శ్రీకర్,మొగిలోజి విజయ రాయికల్ ఇంచార్జ్ బత్తిని బాబు,జైపాల్ రెడ్డి,తోకల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పీఅండ్ టి కాలనీవాసుల సమస్య పరిష్కారం కోసం పరమేశ్వర్ రెడ్డి కలిసిన కంది శ్రవణ్ కుమార్ రెడ్డి

**ఉప్పల్,ఫిబ్రవరి02(సూర్యరేఖ)**హబ్సిగూడ డివిజన్ పరిధిలోని పిఅండ్ టికాలనీ వాసులతో కలిసి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డిని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి కలిశారు.రెండు రోజుల క్రితం కాలనీ వాసులతో పిఅండ్ టికాలనీలో పర్యటించిన వారి సమస్యలు తెలుసుకొని వెంటనే స్పందించి వాటిని పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లి వారి సమస్యలు అన్ని వివరించి వాళ్లకు ఉస్మానియా యూనివర్సిటీతో అధిక వాటర్ బిల్స్ తో సతమతం అవుతున్న కాలనీ



వాసులు,వెంటనే స్పందించిన పరమేశ్వర్ రెడ్డి అతిత్వరలో వాళ్ళ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు గన్నారం విజయ్ కుమార్



డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు గుండు రజ్జన,కాలనీసభ్యులు ఆది గంగాధర్ శ్రీనివాస్ యాదవ్,రాము,గోవింద్, చింటూ భాస్కర్ శేఖర్ కాంగ్రెస్ నాయకులు జావెద్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాగా చదవండి నగదు బహుమతులు పొందండి..

**నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**



**నర్సాపూర్/కొల్చారం,ఫిబ్రవరి 02(సూర్యరేఖ)** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ముందుకు రావడం అభినందనీయం అని గౌరవ నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి టాపర్లు,తాలూకా స్థాయి టాపర్లు,జిల్లా స్థాయి టాపర్లకు తగిన విధంగా ప్రోత్సాహకాలు అందజేయనున్నట్లు తెలిపారు.ఇది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మరింత ఉత్తేజాన్ని కలిగించి ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు దోహదపడుతుందని అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గానికి చెందిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,విద్యలో మరింత ప్రతిభను కనబరచాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నర్సాపూర్ బ్రాంచ్ మేనేజర్ శేఖర్,జూనియర్ మేనేజర్ మహేష్ లతో పాటు కంపెనీ ఏజెంట్లు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో నూతన పంథాతో ముందుకెళుతం..

**జీవన్ సింగ్.**



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పనులు ఆగిన ప్రతి చోట మున్సిపల్ ఎన్నికల్లో నూతన పంథాతో ముందుకెళుతాం అని భారత రాష్ట్ర సమితి కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ ఠాకూర్ జీవన్ సింగ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా జీవన్ సింగ్ మాట్లాడుతూ. బీఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి పనులకు నిదర్శనంగా,ఈ మెదీసపూరిత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆగిపోయిన అభివృద్ధి పనుల సాక్షిగా ప్రజలకు వివరిస్తామని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధిని,మంజూరి చేసిన పనులను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయా పనులు నిలిపివేయడం వాళ్ళ ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు మొగ్గు చెప్తున్నారని,గెలుపే లక్ష్యంగా ముందుకు వెళతామని అన్నారు.

## మూడోసారి మహిళల చేతికి మెదక్ పీఠం

**మెదక్,ఫిబ్రవరి02(సూర్యరేఖ)**మెదక్ పురపాలిక 1952లో స్థాపితమైంది.అప్పటి నుంచి ఇప్పటివరకు10 సార్లు ఎన్నికలు జరగగా, ప్రస్తుతం 11వసారి ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. ఈ కాలంలో మొత్తం13 మంది ఛైర్మన్లుగా బాధ్యతలు నిర్వహించగా,వారిలో కేవలం ఇద్దరే మహిళలు కావడం విశేషం..రెండో కౌన్సిల్ ఛైర్పర్సన్గా సీపీఎం నుంచి మున్నాభాయి 1960-65 మధ్యకాలంలో సేవలందించారు. అనంతరం 33శాతం మహిళా రిజర్వేషన్ అమలులోకి వచ్చిన తర్వాత,ఏడో కౌన్సిల్ అధ్యక్షురాలిగా కొండన్ సావిత్రి 2000-2005 వరకు కొనసాగారు.కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికై బల్దియా పీఠాన్ని అధిరోహించారు.ఆ తర్వాతి కాలంలో మళ్లీ మహిళకు ఆ అవకాశం దక్కలేదు.



**ఇరవై ఏళ్ల తర్వాత చరిత్రకు మళ్లీ ఊపిరి..**

20ఏళ్ల విరామం తర్వాత,50శాతం రిజర్వేషన్ అమలుతో ప్రస్తుత ఎన్నికల్లో మెదక్ పురపాలిక ఛైర్మన్ పదవి బీసీ మహిళలకు కేటాయించారు. దీంతో 74ఏళ్ల మెదక్ పురపాలిక చరిత్రలో ముచ్చటగా మూడోసారి మహిళలు పాలించే అవకాశం ఏర్పడింది.ఇక ఇప్పటివరకు పనిచేసిన అధ్యక్షుల్లో నలుగురు తప్ప మిగిలినవారు పూర్తికాలం పదవిలో కొనసాగలేకపోవడం గమనార్హం. అయితే మహిళా ఛైర్పర్సన్లుగా పనిచేసిన ఇద్దరూ ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి కాలం బాధ్యతలు నిర్వర్తించడం మరో విశేషంగా నిలిచింది.

## గిరి ప్రదక్షిణ,జైశ్రీరామ్ నినాదాలతో మారుమ్రోగిన కొండగట్టు,పులకించిన భక్తుల హృదయాలు

**జగిత్యాల,ఫిబ్రవరి02(సూర్య రేఖ):-** మాఘ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధానం భక్తుల సందడితో కిటకిటలాడింది.స్వామివారి దివ్య అనుగ్రహాన్ని పొందాలనే ఆకాంక్షతో వేలాది మంది భక్తులు గిరి ప్రదక్షిణకు తరలివచ్చి జై శ్రీరామ్,జై ఆంజనేయ స్వామి నినాదాలతో కొండగట్టును మారుమ్రోగించారు.గత మూడు సంవత్సరాల ఒక నెల క్రితం ప్రతీ పౌర్ణమి రోజున గిరి ప్రదక్షిణ చేయాలని భక్తులు సంకల్పించగా,అప్పటి నుంచి నిరాటంకంగా ఈ పవిత్ర సంప్రదాయం కొనసాగుతోందని భక్తులు తెలిపారు.ఫిబ్రవరి 1 ఆదివారం మాఘమాస పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన సుమారు 37వ గిరి ప్రదక్షిణలో భక్తులు తండోపతండాలుగా పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు.సుమారు 8-9 కిలోమీటర్ల పొడవు గల ఈ గిరి ప్రదక్షిణ మార్గం భక్తులకు అపూర్వమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. అడుగడుగునా రామనామ స్మరణ భక్తి గీతాలు హనుమాన్ చాలీసా పఠనాలతో వాతావరణం పూర్తిగా భక్తిరసమయంగా మారింది.స్వామివారి



దయవలన ఈ గిరి ప్రదక్షిణ విజయవంతంగా పూర్తవుతుందని భక్తులు విశ్వాసం వ్యక్తం చేశారు.అయితే భవిష్యత్తులో గిరి ప్రదక్షిణకు వచ్చే భక్తుల సౌకర్యార్థం మూత్రశాలలు స్వచ్ఛమైన త్రాగునీటి వసతి మెరుగైన రోడ్డు మార్గం వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని భక్తులు కోరారు. కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారి ఆశీస్సులతో ఈ గిరి ప్రదక్షిణ భక్తులకు మనశ్శాంతి ఆధ్యాత్మిక ఉత్తేజం కలిగించిందని స్వామివారి కృపతో అందరి కోరికలు నెరవేరాలని భక్తులు ఆకాంక్షించారు.

## మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దిశానిర్దేశంకు 4న నితిన్ నబిన్ రాక

**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ద్రుష్టి సారించి కార్యకర్తలకు దిశానిర్దేశం చేసేందుకు బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ తెలంగాణకు ఫిబ్రవరి 4వ తేదీ విచ్చేస్తున్న సందర్భంగా హృదయపూర్వకంగా ఘన సుస్వాగతం పలుకానున్నామని నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు దేవర వంశి పేర్కొన్నారు.ఈ సందర్భంగా దేవర వంశి మాట్లాడుతూ...బిజెపి జాతీయ అధ్యక్షుడుగా ఎన్నికైన అనంతరం తొలిసారి తెలంగాణకు విచ్చేస్తున్న నితిన్ నబిన్ కి హృదయపూర్వక సుస్వాగతం మని,తెలంగాణాలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో భాజపా విజయమే లక్ష్యంగా కార్యకర్తలకు దిశానిర్దేశం చేసేందుకు మహబూబ్న



గర్ ఎంవీఎస్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్స్ ఫిబ్రవరి 4వ తేదీ మధ్యాహ్నం 12 గం.లకు జరుగు మహాసభకు నాయకులు,కార్యకర్తలు భారీగా తరలిరావాలని దేవర వంశి పిలుపునిచ్చారు.

## నాంపల్లి అగ్నిప్రమాదం దృష్ట్యా..భవనాల్లో ఫైర్ సేఫ్టీ లోపాలపై డీజీ విక్రమ్ సింగ్ మాన్ కొరడా

**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి2 (సూర్యరేఖ)** నాంపల్లిలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదం నేపథ్యంలో ఫైర్ డిపార్ట్మెంట్ డీజీ విక్రమ్ సింగ్ మాన్ ఆదేశాల మేరకు ఓఆర్ఆర్ పరిధిలోని భవన సముదాయాలలో విస్తృత తనిఖీలు చేపట్టారు.గత నెల 28నుంచి ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు 70చోట్ల తనిఖీలు నిర్వహించగా,చాల చోట్ల సెల్లార్లను గోదాములుగా వాడటం,సిబ్బంది కుటుంబాలను నివసింపజేయడం, మెట్లదారులు,ర్యాంపులు అడ్డుకోవడం వంటి ఫైర్ సేఫ్టీ లోపాలు అధికారులు గుర్తించారు.ఫైర్ సేఫ్టీ లోపాలపై యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశించారు.

## డిపాజిట్ రాని అభ్యర్థులకు బి-ఫాంలు



**సదాశివనగర్,ఫిబ్రవరి 02(సూర్య రేఖ):-** కామారెడ్డి జిల్లాలో మున్సిపల్ ఎన్నికల్లో ఒక పార్టీని వాడుకొని ఒక రియల్టర్ అధికార పార్టీతో చేతులు కలిపి కొన్ని వార్డుల్లో డిపాజిట్ కూడా రాని వ్యక్తులకి ఓట్లు చీల్చాలనే ఉద్దేశంతో బీ ఫాంలు ఇప్పించి గుర్తింపు పొందిన పార్టీకి వెన్నుపోటు పొడుస్తూ అధికార పార్టీకి అనుకూలంగా ఉంటున్న ఒకే ఒక వ్యక్తి ఇందులో మరో విషయం.ఆ రియల్టర్ గుర్తింపు పొందిన పార్టీలో చేరి 10 రోజులు కూడా కావడం లేదు.ఇదే విషయం కామారెడ్డి మున్సిపల్లో ప్రజలు,గుర్తింపు పొందిన పార్టీ నాయకులు చర్చించుకుంటున్నారు.ఆ వ్యక్తి ఎవరనేది కొన్ని రోజుల్లో అందరికి తెలియబోతోంది.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బిఫారా,లు అందజేత..



**నారాయణపేట(ధన్వాడ),ఫిబ్రవరి02 (సూర్యరేఖ)** నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీలో ఉన్న అభ్యర్థులకు సోమవారం సివిఆర్ భవన్ లో డిసిసి అధ్యక్షులు కే.ప్రశాంత్ కుమార్ రెడ్డి,మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి,టిపిసిసి సభ్యులు చిట్టెం అభిజయ్ రెడ్డి,లు కాంగ్రెస్ పార్టీ తరపున బీఫాం,లు అందజేశారు.వార్డుల్లో ప్రచారం ముమ్మరం చేసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు ఓటర్లకు వివరించి పార్టీ అభ్యర్థులుగా ఘనవిజయం సాధించాలని ఈ సందర్భంగా వారు పార్టీ అభ్యర్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎండి.సలీం, జిల్లా ఉపాధ్యక్షులు గాజుల శివకుమార్,మార్కెట్ చైర్మన్ శివారెడ్డి,వైస్ చైర్మన్ కోనంగేరి హనుమంతు, మాజీ మార్కెట్ చైర్మన్ సరాఫ్ నాగరాజ్,లిక్కి రఘు బాబు,తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ ఫోర్స్ పోలీసుల మెరుపు దాడులు..

**దుంపలకుంటలో బొమ్మ బొరుసు ఆడుతున్న ఆరుగురి అరెస్ట్**



**కొల్చారం,ఫిబ్రవరి02(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలోని దుంపలకుంట గ్రామం,వాటర్ ట్యాంక్ సమీపంలో బొమ్మ బొరుసు ఆడుతున్న ఆరుగురిని టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు తెలిపారు.విశ్వసనీయ సమాచారం ఆధారంగా టాస్క్ ఫోర్స్ సీఐ రాజాశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో దుంపలకుంట గ్రామంలో బొమ్మ బొరుసు ఆడుతున్న వ్యక్తులపై దాడి నిర్వహించారు.ఈ దాడిలో 6 మందిని అదుపులోకి తీసుకొని,వారి వద్ద నుండి రూ. 4,054/-నగదు మరియు 4మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.అరెస్టయిన వారు తంద్రు పోచయ్య,పెద్దాపుట్టి లక్ష్మణ్,డప్పు అశోక్,ఉసికె లడ్డు,కోలా కళ్యాణ్,గళ్ల యెషోబుగా పోలీసులు గుర్తించారు.వారిని కొల్చారం పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ...జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పేకాట, బెట్టింగ్ వంటి జూద కార్యకలాపాల వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని,ముఖ్యంగా యువత తప్పు మార్గాలు ఎంచుకోకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.

## ముందు కథలన్నీ రక్తపాతమే.. కానీ ఇది వేరు..



రాజేష్ మేరు, నవ్య చిట్యాల జంటగా కె. యశ్వంత్ కుమార్ సమర్పణలో వస్తున్న మూవీ 'లగ్గం టైం'. 20 సెంచ్యూరీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై కె.హిమ బిందు నిర్మించిన ఈ మూవీకి ప్రజోత్ కె వెన్నం దర్శకత్వం వహించారు. ఈ మూవీ ఫిబ్రవరి 6న రిలీజ్ కాబోతుండగా.. తాజాగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో రాజేష్ మేరు మాట్లాడుతూ.. ''లగ్గం టైం' కథ కంటే ముందు నేను విన్న కథలన్నీ కూడా రక్తపాతంతో కూడుకున్నవే. కానీ ఈ కథ విన్న వెంటనే సినిమాని చేయాలని అనిపించింది. ఎంతో కష్టపడి ఈ మూవీని తీశాం. అందరినీ ఆకట్టుకుంటుంది.ఫిబ్రవరి 6న అందరూ చూసి సపోర్ట్ చేయండి' అన్నారు. నిర్మాత కె. హిమబిందు మాట్లాడుతూ .. 'ఎన్నో కష్టాలు, ఎంతో ఖర్చు పెట్టి 'లగ్గం టైం'ని నిర్మించాం. మా సినిమాని ఫిబ్రవరి 6న రిలీజ్ చేయబోతోన్నాం. మా మూవీని చూసి బాగుందా? లేదా? అన్న అభిప్రాయాన్ని ఆడియెన్స్ చెబుతారని ఆశిస్తున్నాం. 'లగ్గం టైం'ని చూసి థియేటర్ నుంచి మనస్ఫూర్తిగా నవ్వుతూ వెళ్తారని మాత్రం గ్యారెంటీగా చెప్పగలను' అన్నారు.

## ఇది మిమ్మల్ని వెంటాడుతూనే ఉంటుంది



నవీన్ చంద్ర, దివ్య పిళ్లై ప్రధాన పాత్రల్లో సైకాలజికల్ డెప్త్, సోషల్ రిలవెన్స్, హారర్ అంశాలతో రూపొందిన చిత్రం 'హనీ'. ఈ సైకలాజికల్ హారర్ మూవీ ఫిబ్రవరి 6న థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధం అవుతుండగా..తాజాగా మేకర్స్ ట్రైలర్‌ని లాంచ్ చేశారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో నవీన్ చంద్ర మాట్లాడుతూ.. 'ట్రైలర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా ఫిలిం మేకింగ్ ప్రాసెస్ నేను చాలా ఎంజాయ్ చేశాను.ఇది మౌత్ టాక్‌తో నిలబడే సినిమా. మాకు ఉన్న బడ్జెట్లో థియేటర్స్‌కి తీసుకొచ్చి ఆడియన్స్‌కి ఒక డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలని నేను ఎప్పుడు ప్రయత్నం చేస్తూనే ఉన్నాను. ఫిబ్రవరి 6న దయచేసి ఒకసారి థియేటర్‌కి రండి. ఇది థియేటర్‌కి చాలా బాగుంటుంది.సినిమా మిమ్మల్నీ వెంటాడుతూనే ఉంటుంది. ఆలోచన రేకెత్తించే విధంగా ఉంటుంది. ఈ సమాజంలో ఆశ కోసం ప్రజలు ఏవేవో చేస్తున్నారు. ఇందులో ఒక డార్క్ సొసైటీని చూపించాము. కచ్చితంగా అందరిని ఆకట్టుకుంటోంది అనే నమ్మకం ఉంది' అని తెలిపాడు. కాగా.. కరుణ కుమార్ రచన, దర్శకత్వం వహించిన ఈ సైకలాజికల్ హారర్ మూవీని ౹ాఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవి పీట్ల, ప్రవీణ్ కుమార్ రెడ్డి నిర్మించారు. శేఖర్ స్టూడియోస్ సమర్పిస్తోంది.

## బిగ్‌బాస్ నుంచి హీరోగా.. అమర్‌లిదీప్ ఏం చేస్తాడో?



తెలుగు ఇండస్ట్రీలో ఇప్పటికే పదుల సంఖ్యలో హీరోలున్నారు. ఎప్పటికప్పుడు కొత్తవాళ్లు వస్తూనే ఉన్నారు. ఈ వారం కూడా తెలుగు బిగ్‌బాస్ ఫేమ్ అమర్‌దీప్ హీరోగా పరిచయమవుతున్న 'సుమతీ శతకం' అనే మూవీ విడుదలకు సిద్ధమైంది. ఒక్క ఛాన్స్ ఇవ్వండి ప్లీజ్ అని వేడుకుంటున్న అమర్‌దీప్.. ఎలాంటి ఫలితాన్ని అందుకుంటాడు? అసలు ఇంతకీ ఈ మూవీ సంగతేంటి? గతంలో బిగ్‌బాస్ నుంచి వచ్చి హీరోలు అయినవాళ్లు ఎక్కడున్నారు? ఇండస్ట్రీలో హీరోగా నిలబడటం అంత సులభం కాదు. తెలుగు రియాలిటీ షో బిగ్‌బాస్‌లో ఫేమ్ తెచ్చుకుంటున్న సొహైల్, సన్నీ లాంటి వాళ్లు.. ఆ క్రేజ్ నిజమనుకుని హీరోలుగా పలు మూవీస్ చేశారు. కాకపోతే రెగ్యులర్ రొటీన్ కమర్షియల్ మూవీసే చేయడంతో అవి సక్సెస్ కాలేదు. దీంతో కొన్నాళ్లకే ఇండస్ట్రీని పూర్తిగా వదిలేశారు. అమర్‌దీప్ కూడా కొన్నిరోజుల క్రితం ఇదే చెప్పాడు. బిగ్‌బాస్ ఓట్లు దేనికీ పనికిరావు అని అన్నాడు. కానీ ఇండస్ట్రీలో పరిస్థితులు కొత్త హీరోలకు కలిసొచ్చేలా ఉన్నాయా అంటే లేవనే చెప్పొచ్చు. ఎందుకంటే పాన్ ఇండియా కల్చర్ విపరీతంగా పెరిగిపోయిన తర్వాత తెలుగు ఆడియెన్స్.. చిన్న సినిమాలని అందులోనూ రొటీన్ కమర్షియల్ చిత్రాలు చూసేందుకు మునుపటిలా పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. అమర్‌దీప్ 'సుమతీ శతకం' ట్రైలర్ చూస్తుంటే ఇది కూడా సాధారణ సినిమాలానే అనిపిస్తుంది. దానికితోడు ఈ వారం దాదాపు 10 వరకు మూవీస్, థియేటర్లలోకి రానున్నాయి. వీటన్నింటిని దాటుకుని అమర్‌దీప్ చిత్రానికి ప్రేక్షకులు వస్తారా అనేది చూడాలి. అలానే రీసెంట్‌గా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో మాట్లాడిన అమర్‌దీప్.. 'ఒక్క ఛాన్స్ ఒకే ఒక్క ఛాన్స్.. నేనేంటో చూపిస్తా. ఇది హిట్ కాకపోతే మరెప్పుడు ఇలా ఒక్క ఛాన్స్ అని అడగను. ఒక్క ఛాన్స్ ఇచ్చి చూడండి. సుమతీ శతకం చూస్తారు. నేనేంటో మీకు తెలుస్తుంది' అని అన్నాడు. మరి ఈ మాట మీద ఎంతవరకు నిలబడతాడో చూడాలి?

## ఇలా జరుగుతుందని అస్సలు ఊహించలేదు..



కన్నడ కిచ్చా సుదీప్, వెండితెరపై అడుగుపెట్టి మూడు దశాబ్దాలు (30 ఏళ్లు) పూర్తి చేసుకున్నాడు. ఈ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని, పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగిన ఆయన, తన జర్నీపై ఎమోషనల్ నోట్‌ను విడుదల చేశాడు.కేవలం ఒక నటుడిగా మాత్రమే కాకుండా.. దర్శకుడిగా, నిర్మాతగా, సింగర్‌గా, 'బిగ్‌బాస్' హోస్ట్‌గా మల్టీ టాలెంటెడ్ హీరోగా గుర్తింపు పొందిన సుదీప్, ఇన్నాళ్లు ఆదరించిన ప్రేక్షకులకు శిరస్సు వంచి నమస్కరించారు. "ఎన్నో కలలతో ఇండస్ట్రీలోకి వచ్చిన ఒక సామాన్య కుర్రాడిని, ఈ రోజు ఈ స్థాయికి చేర్చింది కేవలం అభిమానుల ప్రేమే" అని సుదీప్ పేర్కొన్నారు. దర్శకనిర్మాతలు తనపై ఉంచిన నమ్మకం, తోటి నటీనటులు, సాంకేతిక నిపుణుల టీమ్ వర్క్ వల్లే ఇదంతా సాధ్యమైందని ఆయన గుర్తు చేసుకున్నారు. కన్నడ ఇండస్ట్రీ తనకు గుర్తింపునిచ్చిందని, ఇక్కడి మూలాలే తనను నిలబెట్టాయని చెబుతూ.. తెర వెనుక పనిచేసే ప్రతి ఒక్క లైట్ బాయ్ నుండి టెక్నీషియన్ వరకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు. సినీ ప్రపంచంలో ఎన్నో కలలతో అడుగుపెట్టిన తాను ఈ స్థాయికి చేరుకుంటానని కలలో కూడా ఊహించలేదని ఆనందం వ్యక్తం చేశాడు.



## బాక్సాఫీస్‌పై 'బోర్డర్ 2' దూకుడు.. రూ.300 కోట్ల క్లబ్‌లోకి ఘనంగా ఎంట్రీ

బాలీవుడ్‌లో క్లాసిక్ వార్ డ్రామాగా నిలిచిన 'బోర్డర్' చిత్రానికి సీక్వెల్‌గా వచ్చిన 'బోర్డర్ 2' (దీశీతీసవతీ 2) బాక్సాఫీస్ వద్ద జైత్రయాత్రను కొనసాగిస్తోంది. సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో, అనురాగ్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ పీరియడ్ వార్ డ్రామా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. దేశభక్తి భావోద్వేగాలు, యుద్ధ సన్నివేశాల భీకరత, సాంకేతిక నైపుణ్యం ఈ చిత్రాన్ని భారీ హిట్ దిశగా నడిపిస్తున్నాయి.విడుదలైన 10వ రోజుకే ఈ సినిమా కీలక మైలురాయిని అందుకుంది. ముఖ్యంగా రెండో ఆదివారం రోజున బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను నమోదు చేయడం ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. రెండో ఆదివారం ఒక్కరోజే సుమారు రూ.24.22 కోట్ల నెట్ కలెక్షన్లు సాధించడంతో ఈ చిత్రం భారత్‌లో ప్రతిష్టాత్మకమైన రూ.300 కోట్ల క్లబ్‌లోకి అడుగుపెట్టింది. తాజా గణాంకాల ప్రకారం, దేశవ్యాప్తంగా ఈ సినిమా మొత్తం నెట్ వసూళ్లు రూ.301.89 కోట్లకు చేరుకున్నట్లు సమాచారం. అయితే అసలైన పరీక్ష ఇప్పుడే ప్రారంభమవుతుందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు. వారాంతపు హైప్ తర్వాత సోమవారం నుంచి కలెక్షన్లు తగ్గే అవకాశం ఉండటంతో, దీర్ఘకాలంలో సినిమా ఎంత స్థాయిలో రాణిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. అయినప్పటికీ మొదటి రెండు వారాల్లోనే ఈ స్థాయి వసూళు సాధించడం 'బోర్డర్ 2'కు ఉన్న క్రేజ్‌ను స్పష్టంగా చూపిస్తోంది. ఇదిలా ఉంటే, ఈ చిత్ర విజయోత్సాహంలోనే మేకర్స్ మరో కీలక ప్రకటన చేశారు. 'బోర్డర్ 3' ను కూడా అధికారికంగా ప్రకటిస్తూ అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చారు. టీ-సిరీస్ ఫిల్మ్స్ మరియు జెపి ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌లో వరుణ్ ధావన్, దిల్జీత్ దోసాంజ్, అహన్ శెట్టి, మోనా సింగ్, సోనమ్ బజ్వా తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నట్లు వెల్లడించారు. దీంతో 'బోర్డర్' ఫ్రాంచైజీపై ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి పెరిగింది.మొత్తంగా చూస్తే, దేశభక్తి కథాంశంతో వచ్చిన 'బోర్డర్ 2' బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటుతూ, వరుస రికార్డులు సృష్టిస్తోంది. రాబోయే రోజుల్లో ఈ సినిమా ఇంకా ఎలాంటి మైలురాళ్లు చేరుకుంటుందో అనేది సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## నా కెరీర్‌లో ఇది అత్యంత సవాలుతో కూడిన పాత్ర



అదితి రావ్ హైదరీ మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. గతంలో 'రాక్‌స్టార్' చిత్రంలో అతిథి పాత్రలో కనిపించిన ఆమె, ఇప్పుడు ఇమ్తియాజ్ అలీ క్రియేట్ చేసిన 'ఓ సాథీ రే' ద్వారా ఆయనతో కలిసి పని చేస్తోంది.నెట్‌ఫ్లిక్స్ నిర్మాణంలో వస్తున్న ఈ పీరియాడికల్ లవ్ స్టోరీపై అదితి స్పందిస్తూ.. ఇమ్తియాజ్ అలీతో పనిచేయాలనే తన చిరకాల కోరిక ఈ సినిమాతో నెరవేరిందని వెల్లడించింది. ఈ మూవీ షూటింగ్ సమయంలో ఇమ్తియాజ్ అలీ(ఎఎబితిజీళి ంశ్రీతి) పనితీరు తనను ఎంతగానో ఆకట్టుకుందని అదితి పేర్కొంది. "ఇమ్తియాజ్ మానిటర్ వైపు కూడా చూడరు, నేరుగా నటుల వైపు చూస్తూ సీన్ ఎలా వస్తుందో గమనిస్తారు. ఆయన ఎనర్జీ, అప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేసే తీరు నటిగా నాకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది" అని తెలిపింది. 'ఓ సాథీ రే' భావోద్వేగపరంగా చాలా లోతైన కథ అని, తన కెరీర్‌లో ఇది అత్యంత సవాలుతో కూడిన పాత్ర అని ఆమె చెప్పుకొచ్చింది. అయితే ఇలాంటి క్లిష్టమైన పాత్రలు చేయడమే ఒక నటిగా తనకు గొప్ప సంతృప్తిని ఇస్తుందని అదితి స్పష్టం చేసింది. ఇక ఈ సినిమాలో తన కో-స్టార్స్ గురించి కూడా అదితి ఆసక్తికర విషయాలు పంచుకుంది. 'గర్ల్ ఆన్ ఏ ట్రైన్' తర్వాత మళ్ళీ అవినాష్ తివారీతో కలిసి నటించడం ఆనందంగా ఉందని, ఆయన ఒక మంచి స్నేహితుడని తెలిపింది. అలాగే అర్జున్ రాంపాల్‌ను యూనివర్సల్ క్రష్‌గా చెప్తూ ఆయన సెట్స్‌లో చాలా ప్రొటెక్టివ్‌గా ఉంటారని ప్రశంసించింది. ఈ ప్రాజెక్ట్‌తో పాటు పంకజ్ త్రిపాఠితో కలిసి 'పారివారిక్ మనోరంజన్' అనే చిత్రంలోనూ, అలాగే ఒక సౌత్ థ్రిల్లర్ మూవీలోనూ తాను నటిస్తున్నట్లు అదితి అప్‌డేట్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ అదివి రావు కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,